


01-06-2026 సంపుటి -1 జూన్ సంచిక-6 రూ50/-













# సుమబాల

అంతర్జాల పిల్లల మాసపత్రిక






## సుమబాల పరివారం


సంపుటి :1 మే 2026 సంచిక:5


**సంపాదకురాలు :అవుతు శ్రీవిద్య**

**సహ సంపాదకులు :ఈ శ్రీనివాస రెడ్డి**

**ముఖచిత్రం & ఏ ఐ చిత్రాలు :మోక్షదేవ్**

**గ్రాఫిక్స్:జ్ఞానిక**

**చందా వివరాలు:**

సంవత్సర చందా రూ 500 (ఆన్లైన్ )

సంవత్సర చందా రూ 1000 (ప్రింట్)

ప్రకటనలు , చందాలకు మరియు రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

sumathibalapatrika@gmail.com


ప్రచురణ

**సుమతి పబ్లికేషన్స్**

(RC NO.:538/2006 )

హౌస్ నం :26 -46 -79,వేణుగోపాల నగర్,
గుంటూరు ,ఆంధ్రప్రదేశ్




# మా విన్నపం ...






**సుమబాల.. బాలల చేతిలో సుమమాల**

చక్కని కథలతో.. ధారావాహికలతో.. అందమైన రంగురంగుల బొమ్మలతో జనవరి – 2026 సంచిక మీ ముందుకు వచ్చేసింది.

అచ్చులో కూడా అందుబాటులో వుంది మీ అభిమాన సుమబాల పత్రిక.


అప్పటి చందమామను గుర్తుకు తెచ్చేలా ఉత్తమ సంస్కారాలతో, అలనాటి చందమామకు రచనలు చేసిన అతిరథ మహారథుల సహకారంతో సుమబాల సృష్టి జరిగింది.

మీ అందరి ప్రోత్సాహ సహకారాలతో ఈనాటి బాలలకు కూడా, ఆనాటి చందమామను పోలిన సుమబాల పరిచయం చెయ్యడం సాధ్య పడుతుంది. ఈ బాలలు కూడా తమ బాల్యంలోని మధురిమలను మరువలేని జ్ఞాపకాలుగా మనలాగే మార్చుకోనివ్వండి.

ఈ సందర్భంగా గాలిబ్ పలుకులు స్ఫురణకు వస్తున్నాయి –

దేవుడితో అంటాడు – ఉందో లేదో తెలియదు నీ స్వర్గం తిరిగిచ్చేయ్ నా బాల్యం. తిరిగిచ్చేద్దాము వారికి ఆ అందమైన బాల్యాన్ని సుమబాల వారి చేతికి అందించి.

మీ ప్రియమైన చిన్నారులకు ఈ సాహితీ చందమామను కానుకగా అందివ్వండి. వారి ముఖంలోని సంతోషపు వెలుగులను మీ గుండెల్లో నింపుకోండి.





# లోపలి పేజీలలో .....


## చిన్నకధలు:

1.ధైర్యే సాహసే లక్ష్మి

2.మంచి ముసుగులో చెడు

3.జీవోతం ఒక కేలిడైస్కోప్

4.పరాశక్తి

5. మనిషి మోసం

6.గాలి గుడ్డు

7.మార్పు

## పెద్ద కధలు :

1.విజ్ఞత

## బాల గేయాలు:

1. అ ఆ ల పాట

2. ఆనందం

## బొమ్మల కధలు:

అలీ బాబా 40 దొంగలు

రాము & రోబో

## సైన్సు కధలు:

కోపర్నికస్

## నీతి కధలు:

చిరంజీవులు

అక్బర్ బీర్బల్ కధలు

తెనాలి రామకృష్ణ కధలు

ముల్లా నసీరుద్దీన్ కధలు

నీతి చంద్రిక కధలు

భేతాళ కధలు

## ధారావాహికలు :

మహాభారతం

సంజయుడు

తన్హాజి

## పోటీలు:

1.బొమ్మకు కథ

2.బొమ్మలు వేసి పంపండి

3. పజిల్




## ఇంకా ...


1.రోబో సంగతులు ,2.విహారి ,3.మెదడుకు మేత 4.వేమన పద్యాలు 5. సుమతీ శతకం 6.బొమ్మలు చేద్దాం 7. రంగులు వేద్దాం 8. కనుక్కోండి చూద్దాం 9. తేడాలు కనిపెట్టండి 10.చూడాల్సిన సినిమా 11.వండర్ కిడ్స్ 12. డబ్బు విలువ నేర్పుదాం






# బడి పిలుస్తోంది

ఎండా కలం

సుదీర్ఘ వేసవి సెలవుల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ విద్యాసంస్థలు కలకలలాడనున్నాయి. నేటి నుంచి బడులు పునఃప్రారంభం కానుండటంతో విద్యార్థులు తిరిగి తరగతి గదుల్లోకి అడుగుపెట్టబోతున్నారు.బడికి వెళ్లేటప్పుడు పిల్లలు ఆరోగ్యం, భద్రత కోసం కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. వీటిని అనుసరించడం వల్ల సురక్షితంగా, ఉత్సాహంగా పాఠశాలకు వెళ్లవచ్చు

ఆహారం మరియు నీరు: సరిపడా నీరు (వాటర్ బాటిల్) మరియు పౌష్టికాహారం ఇంటి నుంచే తీసుకెళ్లాలి. బయట అమ్మే కల్తీ లేదా అనారోగ్యకరమైన తినుబండారాలకు దూరంగా ఉండాలి.

ఎండ నుంచి రక్షణ: ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గొడుగు, టోపీ లేదా స్కార్ఫ్ ఉపయోగించాలి. డీహైడ్రేషన్ నివారించడానికి ఎప్పటికప్పుడు నీరు లేదా నిమ్మరసం తాగుతుండాలి.

ట్రాఫిక్ నిబంధనలు: రోడ్డు దాటేటప్పుడు ఎడమ, కుడి వైపులా చూసి, పాదచారుల మార్గం (జెబ్రా క్రాసింగ్) ఉపయోగించాలి. ఒంటరిగా రోడ్డు దాటకూడదు.

వ్యక్తిగత పరిశుభ్రత: తరచుగా చేతులను సబ్బుతో కడుక్కోవడం, గోర్లు చిన్నవిగా ఉంచుకోవడం వంటివి అలవాటు చేసుకోవాలి. దీనివల్ల అనారోగ్య సమస్యలు రావు.

బ్యాగు బరువు: పాఠశాలకు తీసుకెళ్లే బ్యాగ్ ఎక్కువ బరువు లేకుండా చూసుకోవాలి. రెండు భుజాలకు తగిలించుకునే

బ్యాగులను ఎంచుకుంటే వెన్నెముకపై ఒత్తిడి పడదు.

–సుమబాల



# తమాషాలెక్కలు

## గణిత వినోదం - 3

**పిల్లలూ !**


ఈసారి మరో గణితవినోదంతో మీ ముందుకొచ్చేసాను.

ఈ గణిత ఆటని ముగ్గరితో ఆడితే బాగుంటుంది. మొదటి వానిని ఏదైనా మూడంకెల సంఖ్యని ఒక చిన్న కాగితంపై వ్రాసి దానిని జాగ్రత్తగా మడతపెట్టి దాయమనాలి. ఈసారి వేరే కాగితం మీద అదే మూడంకెల సంఖ్యను వ్రాసి దాని పక్క అదే మూడంకెల సంఖ్యను మరోసారి వేసుకోమనాలి.ఇపుడు ఆరంకెల సంఖ్య ఏర్పడుతుంది. ఈ సంఖ్యను 7 చేత భాగించి ఆ భాగఫలం ఎంత వచ్చిందో దానిని మాత్రమే తన పక్కన ఉన్న వానికి చెప్పి వ్రాసుకోమనాలి. ఈసారి రెండో వానిని తను వ్రాసుకున్న సంఖ్యని 11చే భాగించి ఆ భాగఫలం ఎంతో అది మాత్రమే మూడో వానికి చెప్పి వ్రాసుకోమని చెప్పాలి.ఈ సారి మూడో వానిని,తను వ్రాసుకున్న సంఖ్యను 13 చే భాగించి ఆ భాగఫలాన్ని వేరొక చిన్న కాగితం పై వ్రాసుకోమని చెప్పి ఆ కాగితాన్ని మొదటి వానికి ఇచ్చి "ఇదుగో చూసుకో నువ్వు, మొదటగా ఒక చిన్న కాగితంపై మూడంకెల సంఖ్యను వ్రాసుకున్నావు,అదేనా, కాదో ?" అంటే ఆశ్చర్యకరంగా అదే సంఖ్య అవుతుంది.

ఉదా: మొదటగా తీసుకున్న మూడంకెల సంఖ్య 215 అనుకుందాం.

మొదటివాడు ఈ మూడంకెల సంఖ్య పక్క అదే మూడంకెల సంఖ్య వేసుకుంటే అపుడు 215215 అవుతుంది.దీనిని 7 చే భాగించగా భాగఫలం 30745 అవుతుంది. ఈ సంఖ్యను రెండవ పిల్ల వాడు 11 చే భాగించగా భాగఫలం 2795 అవుతుంది.ఈ సంఖ్యను మూడవ పిల్లవాడు 13 చే భాగించగా భాగఫలం 215 వస్తుంది.ఈ సంఖ్య ఆశ్చర్యంగా అది మొదటివాడు తీసుకున్న మూడంకెల సంఖ్య అవుతుంది.

**-కొమ్ముల వెంకట సూర్యనారాయణ**







# ధైర్యే సాహసే లక్ష్మి

పూర్వం వేంగీ దేశాన్ని అగ్నిదత్తుడను రాజు పాలించేవాడు. అతని భార్య సులక్షణ. ఆ దంపతుల వివాహమై ఐదు ఆరు సంవత్సరాలు గడిచినప్పటికీ వారికి సంతానయోగం కలగలేదు.

కుల గురువు సలహా ప్రకారం భార్య భర్తలు ఇద్దరు రాజ్యం మహా మంత్రికి అప్పజెప్పి అడవులకెళ్ళి శివుని గూర్చి గొప్పతపస్సు చేశారు. శివుడు ప్రత్యక్షమై "ఓ రాజ దంపతులారా! మీ ఘోర తపస్సును మెచ్చాను. ఈ తపస్సుకు కారణం ఏంటి? అని ప్రశ్నించగా! "ఓం శంకరా! మా అభయంకరా! మాకు సంతానం లేనందున ఈ తపస్సు చేయుటకు నిర్ణయం తీసుకున్నాం. సర్వం తెలిసిన మీరు మా యందు దయ తలచి సంతానం కలిగేలా వరం ప్రసాదించాలని మేము వేడుకుంటున్నాం."అనగా శివుడు వెంటనే తథాస్తు. మీ కోరిక తీరుతుంది. చింతించక వెళ్ళండి అని చెప్పి అంతర్ధానమయ్యాడు.

సంవత్సరం తిరిగాక వారికి ఇద్దరు ఆడపిల్లలు కావలలుగా జన్మించారు. రాజ దంపతులు ఒక ప్రక్క సంతోషం., రాజ్యం చేసేందుకు వారసుడు జన్మించినందుకు మరో ప్రక్క విచారం వెలబుచ్చారు. ఇది గమనించిన మంత్రి"మహారాజా!

పుత్రులే రాజ్యమును ఎలుతారని

మీరు అనుకుంటున్నారు. స్త్రీలు కూడా రాజ్యమును ఏలుతారని మన వంశంలో ఇంతకుముందే రుద్రమదేవి, ఝాన్సీ రాణి రుజువు చేసి చరిత్రలో నిలిచిపోయిన సంగతి మీరు మర్చిపోయారా!అనగా"మహామంత్రి! అది నిజమే కానీ ఈ కవలలకు అంతటి ప్రతిభా పాటవాలు ఉన్నాయా? అన్న సందేహాన్ని రాజు వెల్లబుచ్చాడు. దానికి మంత్రి "మహారాజా! ఈ కవలలు ఆ శివుని వర ప్రభావంచే జన్మించారు. కానా మీకా సందేహం వలదు. వీరిని చిన్నప్పటినుండి అన్ని విద్యల్లో తీర్చిదిద్దుదాం. వారు పెద్దవారై నీ అనంతరం ఈ రాజ్యమును సలక్షణంగా ఏలగలరు అని అనగానే రాజు సంతోషించి ఆ కవలలను అన్ని విద్యలలో తీర్చిదిద్దుటకు అన్ని ఏర్పాట్లు చేయమని మంత్రిని ఆదేశించాడు."



# కథ

కవలలు సకల విద్యలలో నిష్ణాతులై పెరిగి పెద్దవారయ్యారు.

ఇంతలోనే రాజు భార్య దివంగతురాలయింది. భార్య మరణాన్ని తట్టుకోలేక రాజు ఓ దీర్ఘ వ్యాధికి గురైయ్యాడు. ఎన్ని మందులు వాడినా ఫలితం లేకుండా పోయింది. దీనితో మనస్తాపం చెందిన కవలలు ఆస్థాన ధన్వంతరిని సంప్రదించగా "రాజ పుత్రిక లారా! ఈ వ్యాధి మందులచేత తగ్గదు. పవిత్రమైన గంగాజలం, మంత్రజలములను తాపినచో నయమగునని చెప్పగా"మహాత్మా! ఆ పవిత్ర గంగాజలం మంత్రజలములు ఎక్కడ లభించునో తెల్పి పుణ్యం కట్టుకోండి."అని కవలలు అనిరి. అందులకా ధన్వంతరి మహనీయుడు"పుత్రికలార! మీరు ఆ పనిని సాధించగలరా? అని నాకు సందేహం కలుగుతున్నది.

"వైద్య శిఖామణి! మీకా సందేహం అక్కరలేదు. మా ప్రాణములు సహితం లెక్క చేయక మా తండ్రి గారిని కాపాడుకొందుము. ఆయనే మాకు సర్వస్వం. కావున దయతో ఆ విషయం తెలిపి పుణ్యం కట్టుకోండి "అని అనిరి.

సరే! దృఢ నమ్మకము, గట్టి పట్టుదల గలవారు ఎంతటి కఠిన కార్యమైన సాధింతురు. రాజపుత్రికల్లారా వినండి. మహారణ్యములలో మునులు తపస్సు చేసుకొను చోట, వారి వద్ద గల కమండలంలో పవిత్ర గంగాజలములు, మంత్ర శుద్ధి చేయబడి యుండును. వాటిని తెచ్చి తాపినచో వ్యాధి వెంటనే నయమగును అని తెలుపగా, ఆ బాలికలు మా తండ్రి బాగోగులు మేము వచ్చు వరకు దయతో చూసుకోమని మంత్రి గారికి అప్పజెప్పి ఆ కవలలు తమ తండ్రిని బ్రతికించుకొనుటకై సాహసించి రాజ్యమును వదిలి అడవులకు పయనమైరి. వారు కొండలు, గుట్టలు, వాగులు, వంకలు, కీ కారణ్యములు, లోయలు అన్నింటిని దాటి పోవుచుండగా, భోళా శంకరుడైన ఆ శివ పరమాత్మ ముని వేషధారుడై ఒక చెట్టు కింద కూర్చుని తపస్సు చేయుచుండెను. అడవులన్నీ దాటి వస్తున్న ఆ బాలికలు ఆ మునిని చూసి పరమానంద భరితులై, వినయ విధేయతలు మరిచిన వారై ఆత్రంతో, కన్నులు మూసి తపస్సు చేయుచున్న ముని వద్దనున్న కమండలమును మెల్లగా దొంగిలించిరి. వెంటనే ఆ ముని మేల్కొని కోపోద్రేకుడై"బాలికలారా! మీరు వినయ విధేయతలు మరచి, దొంగతనమునకు పాల్పడి మహాపరాధము చేసితిరి. మునులకు నమస్కరించవలెననెడి కనీస మర్యాద కూడా లేకుండా ఇట్టి దుష్కార్యమునకు పాల్పడి దోషులైతిరి. ఈ ఘోరమైన నేరం చేసినందుకు మీరు శిక్ష అనుభవించవలసిందేనని, తక్షణమే మీరు రామచిలుకలు అయిపోవుదురుగాక అని శపించను. అందులకా బాలికలు చాలా విచారించిన వారై తమ తప్పులను తెలుసుకొని పశ్చాత్తాప పడినవారై, ముని పాదముల పైబడి"ఓ మునీశ్వరా! మా తండ్రిగారిని తలుచుకుంటున్న మనస్సు గలవారమై, వేరేదియు మా బుద్ధికి తోచక మేమి తప్పిదం చేశాం. మా తప్పును క్షమించి శాపవిమోచనం తెలిపి మమ్ము అనుగ్రహించండి "అని ప్రార్థించిరి.

అందులకు ఆ ముని కొంత శాంతించి "బాలికలారా! ఎంతటి వారైనను చేసిన తప్పుకు శిక్ష అనుభవించవలసిందే. కావున మీకు మేలు కలుగుటకై మనుష్య భాషను అర్థం చేసుకునేలా, మీరు మాట్లాడేలా వరం ఇస్తున్న. అంతేకాకుండా మీరు ఏ ఋషి కమండలాన్ని అయినా తాకినచో అప్పుడు మీకు మీ నిజస్వరూపాలు వచ్చును "అని చెప్పి అదృశ్యమయ్యను.

చేసేదేమీ లేక ఆ కవలలు ఒక చెట్టు పై కూర్చుని మాట్లాడుకొనుచుండగా అడవికి వేటకై వచ్చిన పొరుగురాజైన దిలీపుడు ఆ పక్షులను సమీపించి

"ఓ రామచిలుకలారా! మీరు మనుష్య భాషలో మాట్లాడుతున్నారు. అసలు మీరెవరు? మీకు ఈ మానవ భాష

ఎలా వచ్చింది"అని వాటిని అడిగెను. అందులకు ఆ రామచిలకలు"ఓ రాజా! మేము ఓ ముని శాపం చే చిలకలుగా మారాము. మానవ భాష మాట్లాడేలా ఆ రుషి వరమిచ్చాడు. మేము కూడా రాజపుత్రికలమే. మా నాన్న వ్యాధి నయం చేయటకై ఈ రుషి వద్ద ఉన్న కమాండలంలోని పవిత్ర గంగాజలాన్ని దొంగిలించినందున మాకి గతి పట్టింది"అని రామచిలుకలు చెప్పినవి". ఓహో అలా మీరు శాపగ్రస్తులైనా రా! సరే జరిగిందేదో జరిగింది. మీరు నా వెంట నా రాజ్యానికి రండి. అన్ని వసతులు మీకు కల్పిస్తా. మీ శాపవిమోచనాని కూడా ప్రయత్నిస్తా అని రాజు అనగానే రామచిలుకలు తుర్రుమంటూ రాజు గారి భుజంపై వచ్చి వాలినవి. రాజు వాటిని తన రాజ్యానికి



# కథ

తీసుకుని వెళ్లి తన కుమార్తెకు జరిగిన విషయం అంతా చెప్పి వాటిని అప్పగించెను. రాజకుమార్తే అప్పటినుండి ఆ రామచిలకలతో ఆడుతూ పాడుతూ కాలం గడుపుతుండగా ఒకరోజు రాజకుమార్తే అన్నలైన జయ విజయులు ఆటపాటలు ఆ చిలుకలతో ఆడుతున్న తమ చెల్లిని చూసి"ఏం చెల్లాయి! నాన్నగారు నీకు కాలక్షేపానికి మాట్లాడే ఈ చితకలను తీసుకొచ్చి ఇచ్చినప్పటినుండి అసలు మాతో నీవు కలవడమే మానేశావు." అనగా ఆ మాటలు విన్న రామచిలుకలు రాజపుత్రికతో"నీకు అన్నలున్నట్లు ఎప్పుడు కూడా మాతో చెప్పలేదే." అనగా సందర్భం రాలేదు. ఇప్పుడు వచ్చింది కాన చెపుతున్న. వీరిద్దరూ మా అన్నయ్య లే. అస్త్ర విద్యలు నేర్చుకొనుటకై గురు ఆశ్రమానికి వెళ్లారు. ఈరోజే వచ్చారు". అని చెప్పాను రాజకుమార్తే రామచిలకలతో.

ఇలా ఉండగా దిలీప్ మహారాజు తన కుమార్తె వివాహం చేయనిశ్చయించి స్వయంవరం ప్రకటించాడు. "ఆ స్వయంవరంలో ఎవరైతే నా ఇద్దరు కుమారులైన జయ విజయులను అన్ని విద్యల్లో ఓడిస్తారో, వారికి నా కుమార్తెను ఇచ్చి వివాహం చేస్తానని" ప్రకటించారు.

ఆ స్వయంవరానికి ఎందరో పురుగు రాజ కుమారులు వచ్చారు. కానీ ఎవరు కూడా జయ విజయ్ లను ఓడించ లేకపోయారు. ఇది కళ్ళారా చూసినా రాజు"మహామంత్రి! ఇప్పుడు ఎవరు కూడా జయ విజయులను జేయించలేదు. మరిప్పుడు నా కుమార్తెకు వివాహం అయ్యే యోగం ఉందా లేదా? ఏమి చేయాలి ఇప్పుడు."

అని ప్రశ్నించాడు

దానికి మంత్రి "మహారాజా! దేశం గుడ్డు పోలేదు. దిగులు పడకండి. ఎవరో ఒకరు రాకపోరు. ఇంకా సమయం ఉంది కదా చూద్దాం"

అనగా అప్పుడే రాజు గారి ఆస్థానంలోకి ఓ ముని ప్రవేశించాడు. ఆ ముని ని చూసి రాజు రాజకుమారుడు వస్తాడని అన్నావుగా మంత్రి. కానీ ఇప్పుడు వచ్చింది ఓ ముని అనగా" సరే ఆగండి రాజా గారు. ఆ ముని ఎవరో ఎందుకు వచ్చాడో అడిగి తెలుసుకుందాం"అనగానే వెంటనే ఆ మునియే కలగజేసుకుని"ఓ మహారాజా! నా ఆశ్రమంలో నా వద్ద విలువిద్య నేర్చుకొనుటకు ఓ యువరాజు వచ్చాడు. అతను తప్పక మీ కుమారుడు ఓడించగలుగుతాడు. మీరు అనుగ్రహిస్తే వెంటనే ఆ యువరాజును మీ ఆస్థానానికి తీసుకువస్తా" అనగానే దానికి మహారాజు అంతకంటే కావాల్సింది ఇంకేముంది. వెంటనే మీరు యువరాజు ను తీసుకురండి." అనగానే ఆ ముని ఆ యువరాజును ఆస్థానానికి తీసుకవచ్చి జయ విజయల ముందు నిలిపాడు" ముని.

జయ విజయ లకు ఆ యువరాజుకు భీకర పోరు జరిగింది. జరిగిన అన్ని విద్యల్లోనూ యువరాజు జయ విజయ లను ఓడించి విజయం సాధించారు. రాజు తాను అన్నట్లుగా తన కుమార్తెను ఇచ్చి వివాహం కావించాడు. ముని వెంటనే ఆ జంటను దీవించి "మహారాజా! మీ కుమారుల వివాహం కూడా ఇప్పుడే జరిపిస్తే బాగుంటుంది కదా" అనగా మునీశ్వరా! ఇంత తొందరగా వధువులు దొరకాలిగా" అనగానే ఆ ముని"ఏంటి మహారాజా! సంకలో పిల్లను పెట్టుకొని సంతానం వెతికినట్టు ఉన్నది మీ వ్యవహారం. మీ కుమార్తెతో ఆటపాటలతో కాలిడ గడుపుతున్న ఈ పంజరంలోని రామచిలకలే మీకు కాబోయే కోడండ్లు. ముని శాపం వల్ల రామచిలుకలైనారు". అంటూనే

"రండి రామచిలకలారా! మీకు శాప విమోచన కాలం ఆసన్నమైంది. అనగానే ఆ రెండు రామచిలకలు ముని వద్దకు వచ్చి ముని కమండలమును తాకాయి.

అంతే రామచిలకల స్థానంలో ఇద్దరు కవలలైన రాజపుత్రికలు ప్రత్యక్షమయ్యారు. వెంటనే వారిని ఆ దిలీప్ మహారాజు తన కోడండ్లుగా చేసుకున్నాడు. ఆ కవలలు వెంటనే ఆ ముని కమాండలంలోని మంత్రజలాన్ని తీసుకొని తన తండ్రి రాజ్యానికి తమ భర్తలు అయిన జయ విజయులతో సహా చేరుకొని తన తండ్రికి ఆ పవిత్ర గంగా జలాన్ని తాగించారు. వెంటనే రాజు మంచం పైనుండి లేచి కూర్చుని తన ప్రక్కనున్న తన కవల పిల్లలైనా కుమార్తెలను, అల్లుళ్లను కన్నులారా చూసుకొని ధైర్యే సాహసే లక్ష్మి అని రుజువు చేశారు మీరు అంటూ తన కుమార్తెలను కౌగిలించుకొని ఆనంద భాష్పాలను రాల్చాడు మహారాజు.

-. గుర్రాల లక్ష్మారెడ్డి"



# మంచి ముసుగులో చెడు

అనగనగా ఒక అడవి. ఆ అడవిలో రకరకాల జంతువులు, పక్షులు ఉన్నాయి. అలాగే ఒక సరస్సు ఉంది. దాహం వేసినప్పుడు జంతువులు, పక్షులు ఆ సరస్సు వద్దకు వచ్చి దాహం తీర్చుకుంటూ ఉంటాయి.

కానీ ఆ సరస్సులో ఒక మొసలి కూడా ఉంది. ఆ మొసలి ఆకలి వేసినప్పుడు దాహం తీర్చుకోడానికి వచ్చిన జంతువును పట్టుకుని తిని ఆకలి తీర్చుకుంటుంది. అలా తిన్న తర్వాత మొసలి పళ్ళ మధ్యలో మాంసం ఇరుక్కుపోతుంది. ఆ మాంసాన్ని అది శుభ్రం చేసుకోలేదు. అలాగే ఉంచితే పళ్ళు పుచ్చిపోయి, ఊడిపోయి కొంతకాలానికి మొసలి చచ్చిపోతుంది. అందుకని అది ఆహారం తిన్న తర్వాత కొద్ది నిమిషాలు నోరు తెరిచి ఉంచుతుంది.

చిన్న చిన్న పక్షులు దాని నోట్లోకి వెళ్లి దాని పళ్ళ సందులో ఉన్న మాంసంను తింటూ ఉంటాయి. ఆ విధంగా మొసలి పళ్ళు శుభ్రం అవుతూ ఉంటాయి, అలాగే ఆ చిన్న చిన్న పక్షులకు ఆహారం కూడా దొరుకుతుంది.

అటువంటి ఒక పక్షి ఒడ్డునున్న ఒక జింకతో "చూసావా, ఈ మొసలి ఎంత మంచిదో, మాకు ఆహారం అందిస్తుంది" అంది.

దానికి ఆ జింక "ఈ మధ్యనే నా బిడ్డని పట్టుకుని, చంపేసి, నా ముందే తినేసింది" అంది.

దానికి ఆ పక్షి "లేదు లేదు, నేను దాని నోట్లోకి వెళ్లి కూర్చుని పళ్ళ మధ్యన ఉన్న మాంసాన్ని తింటున్న కూడా అది నన్నేమి చేయట్లేదు" అని అంది.

సాధారణంగా జీవితంలో మొసలిలాంటి వాళ్ళు ఉంటారు వాళ్లు వాళ్ల లాభం కోసం కొంతమందికి సహాయం చేస్తూ ఉంటారు. జింక లాంటివాళ్ళు వచ్చి కష్టాలు చెప్పుకుంటే నమ్మడం వేరే విషయం, కానీ అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి.

" ఒకరికి మంచిగా ఉన్నవాళ్లు వేరొకరితో చెడుగా ప్రవర్తించగలరు" అని నిజాన్ని తెలుసుకుంటే బాగుంటుంది.

బండారు జ్ఞానప్రసాద్

# కథ



వేమన పద్యాలు
మృగ మదంబు జూడ మీద నల్లగనుండు
బరిఢవిల్లు దాని పరిమళంబు
గురువులైనవారి గుణము లీలాగురా!
విశ్వదాభిరామ వినురవేమ
తా. కస్తూరి అనే సువాసన ద్రవ్యం రంగు నల్లగా వుంటుంది కానీ వాసన మాత్రం చాలా బాగుంటుంది. అలాగే మంచిమనుషుల రూపం ఏ విధంగా వున్నా, మనస్సు మాత్రం ఎంతో చక్కగా వుంటుంది.

# పెద్ద కథ



# జీవితం ఒక కెలిడోస్కోప్.

"శుభోదయం రా! పిల్లలు. మనకి రెండు రోజుల్లో పరీక్షలు. అందరూ అయిన పాఠాలు అన్ని తీసి శ్రద్ధగా చదవండి. ప్రతి పాఠం నుండి అన్ని రకాల ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నలకు సరైన సమాధానం రాయాలంటే మీరు మనసుపెట్టి చదవాలి ."అంటూ హాజరు పుస్తకం తీసి హాజరు వేస్తున్నారు తెలుగు టీచర్ వాగ్దేవి.

ఇంకా అబ్బాయిల హాజరు అవుతుందో! లేదో! ఇంతట్లో చరణ్ నుంచి ఫిర్యాదు.

"మేడం చూడండి! నవీన్ గుడిలో పంతులుగారు మంత్రాలు చదివినట్టు రాగాలు తీస్తూ,.. చదువుతున్నాడు. వాడి వలన నేనేం చదివినా నా బుర్రకి ఎక్కటం లేదు."

"నవీను కొంచెం మనసులో చదువుకో అమ్మా! వాడికి ఇబ్బందిగా ఉన్నదట".

"సరే మేడం ".

ఆడపిల్లల హాజరు పూర్తయ్యేలోపు మళ్లీ చరణ్ నుండి ఫిర్యాదు.

"మేడం! ఈ రమ్య చూడండి .లొడలొడ అనుచు గీతతో మాట్లాడుతుంది."

"ఏమమ్మా రమ్య! మాట్లాడుతున్నావా!'

"లేదు మేడం . ఈ పదం ఎలా పలకాలో నెమ్మదిగా గీతను అడుగుతున్నాను.

అయినా చరణ్ చదివింది. ఏమీ లేదు మేడం. అందరి మీద దృష్టి పెడతాడు. వాళ్ళు మాట్లాడారు. వీళ్ళు మాట్లాడారు. 24 గంటలు అందరి సార్స్ తోను కూడా ఇదే కంప్లైంట్ లు.

వీడికి ఎవరూ ఉండకూడదు. వాడు ఒక్కడే ఉండాలి. ఎవరూ లేని అడవిలో తీసుకెళ్ళి వీడిని వదిలేయాలి." అంటూ కోపంగా రమ్య మాట్లాడింది.

"ఎందుకమ్మా రమ్య! అంత కోపం".



# పెద్ద కథ

"లేదు మేడం.వాడు అంతే. అందర్నీ ఇలానే సతాయిస్తాడని మిగతా పిల్లలు కూడా రమ్యకి వత్తాసు పలకడం మొదలుపెట్టారు."

"సరేలెండి! ముందు చదవండి .వాడి సంగతి నేను చూసుకుంటాను. వాళ్ళ అమ్మగారు కూడా వచ్చినట్టున్నారు. ఏమిటి కంప్లైంట్ వాడి మీద మోసుకొచ్చారో !".

"నమస్తే మేడమ్".

"నమస్తే అమ్మ! బాగున్నారా! ఏంటి ఇలా వచ్చారు?!".

"ఏం చెప్పమంటారు అమ్మ ?.చరణ్ కి రోజురోజుకి కోపం పెరిగిపోతుంది.

వాళ్ళ నానమ్మ దేవుడు పుస్తకాలు కొంచెం బయటికి చదువుతారు. ఆవిడని బయటికి చదవద్దంటాడు. వాళ్ళిద్దరికీ తగాదాలు. వాళ్ళ తాతయ్య తిన్నప్పుడు శబ్దం వస్తుంది .అతనని నెమ్మదిగా తినమంటాడు. ఈ వయసులో తిన్నప్పుడు శబ్దం రాదమ్మా!

అందరూ తను చెప్పినట్టే వినమంటాడు. అది ఎలా సాధ్యం అవుతుందమ్మా! వీడు మొండితనం రోజు రోజుకి పెరిగిపోతుంది."

"సరేలెండి. మీరు ఇంటికి వెళ్ళండి నేను వాడితో మాట్లాడుతాను."

"రాము ఇలా రా..!

సైన్స్ సార్ ని అడిగి, లేబ్ లో రెండు కెలిడోస్కోపులు ఉన్నాయి తీసుకొనిరా ."

"సరే మేడం గారు! "అంటూ ల్యాబ్ లో నుంచి రెండు కెలిడో స్కోపులను తీసుకొచ్చాడు రాము.

పిల్లలు మీరందరూ ఈ కెలిడో స్కోపుని ఇద్దరిద్దరూ వీలైతే ముగ్గురు ముగ్గురు కలిపి చూసి నాకు ఇవ్వండి.

"చరణ్! ఈ రెండో కెలిడో స్కోప్ తీసుకోని నువ్వు చూడు".

"సరే" అంటూ అందరు పిల్లలు వారికిచ్చిన కెలిడోస్కోప్ చూస్తూ చాలా ఆనందములో తెలియాడుతూ.. '"ఏ చూడండి! తిప్పుతూ ఉంటే ఎంత అందమైన చిత్రాలు వస్తున్నాయి కదా.. ఎంత బాగున్నాయ్యో!

ఈ కెలిడో స్కోపు ఎంతైనా సూపర్ రా!"

అంటూ పిల్లలు అందరూ మాట్లాడుకోవడం చరణ్ కి ఆశ్చర్యం కలిగింది. ఎందుకంటే తను చూసిన కెలిడోస్కోపు అంతగా ఏమీ బాగోలేదు..

"అదేంటి టీచర్! నాకు మీరిచ్చే కెలిడోస్కోప్ వాళ్లు కేరింతలు కొట్టినంత అందంగా ఏమీ లేదు. ఏమీ అసలు బాగోలేదు. వారు చూసేది చాలా బాగుందని వాళ్ళందరూ కేరింతలు కొడుతున్నారు.".

"అయితే చరణ్ వాళ్లు చూసేది నువ్వు ఒకసారి చూడు."

'సరే మేడం గారు". అంటూ.

అది చూసేసరికి ఎంతో అద్భుతమైన, ఎన్నో అందమైన చిత్రాలు దాంట్లో కనబడ్డాయి చరణ్ కి.

అది చూసేసరికి చరణ్ కళ్ళు మిరుమిట్లు గొలుపుతూ.. సంభ్రమాశ్చర్యాలకి గురిచేసింది.

"మేడం.. మేడం! ఇది ఎంత బాగుందో! ఒక గాజు ముక్క ఉన్న కెలిడోస్కోప్ కన్నా.. అన్ని రకాల చాలా గాజు ముక్కలు ఉన్నా కెలిడో స్కోప్ తిప్పుతుంటే అందమైన చాలా చిత్రాలను చూపిస్తూ.. చాలా ఆనందాన్ని కలిగించింది. మేడం గారు ."అంటూ తన ఆనందాన్ని వ్యక్తపరిచాడు చరణ్.

"అవునా!అంటూ

అందరూ ఎవరు స్థానాల్లో వాళ్లు కూర్చోండి.

చూడండి పిల్లలు!

చరణ్ మొదట చూసిన కెలిడో స్కోప్ లో ఒకే గాజు ముక్క ఉంది. మీరు చూసిన స్కోప్ లో చాలా రకాల రంగు, రంగుల గాజు ముక్కలు ఉన్నాయి.

అంతే కదా చరణ్.!"

# పెద్ద కథ

"అవును మేడం గారు !"

"అందరూ మొదట చరణ్ చూసింది చూడండి."

అందరూ చూశాక "ఎలా ఉంది ఇది?"

పిల్లలందరూ ఒక గాజు ముక్క ఉన్నది. ఏమీ బాగోలేదని తెలియజేశారు.

"చూసావా చరణ్!

నేను ఏది చెప్పినా నీ మంచికే అని ఆలోచిస్తే నీకే బోధపడుతుంది ఇందులో సారాంశం."

జీవితమంటే కెలిడో స్కోప్ లాంటిది. అందులో ఈ గాజు ముక్కలు లాగే రకరకాల మనస్తత్వాలు ఉన్న మనుషులు ఉంటారు. అప్పుడే జీవితం అందంగా ఉంటుంది. ఎందుకంటే మనం ఉన్నది ఒక సమాజంలో అడవిలో కాదు. మానవుడు సంఘజీవి. ఒంటరిగా ఉండడం అసాధ్యం. అందరితో కలుపుకొని వెళ్లగలిగినప్పుడే జీవితం ఆనందభరితంగా గడుస్తుంది.".

"మన్నించండి మేడం. ఇకనుంచి అందరితో స్నేహభావంతో ఉంటాను.

ఆ మాటకు తరగతిలో పిల్లలందరూ మేడం వైపు కృతజ్ఞతా భావంతో చూస్తూ.. కరతాల ధ్వనులతో తమ

ఆనందాన్ని వ్యక్తపరిచారు.

............

**శ్రీదేవి సురేష్ కుసుమంచి**

## బాల గేయం

ఉదయిస్తున్న సూర్యుణ్ణి
చూస్తే ఆశల ఆనందం
నింగిలోఎగిరే పక్షుల గుంపు
చూస్తే నయనానందం
చిరుగాలి సంగీతం
శ్రవణానందం
పుడమిని తాకే తొలకరి చినుకు
మధురానందం
మట్టిని చీల్చుకోచ్చే గరిక
ఆత్మవిశ్వాసానందం
సెలయేటి పరుగు
పరిమళానందం
కోకిలమ్మ కూత
వీచే గాలి స్పర్శ
తాకిడి ఆనందం
పున్నమి వెన్నెల చంద్రుడు
వెలుగుల ఆనందం
కోనేటి తామరలు
స్నేహ ఆనందం
సిరిమువ్వ కదలిక
నెమలి నడకలు
నాట్యానందం
తెలుగు పలుకులు పలకటం
జిహ్వానందం
చిన్ని పాప బోసినవ్వు
కేరింతలానందం
అమ్మ తాత నోటి కతలు
తీయని ఆనందం
అమ్మ పాడే లాలీ జోలా
బాల్యం ఆనందం
నాన్న ఆడించే ఏనుగాట
విజయాల ఆనందం
అమ్మ ఊపే ఊయల
అనురాగపు ఆనందం
జీవితం ప్రతీ అడుగులోనూ
బతుకు ప్రతీ మలుపులోనూ
క్షణం క్షణం పరుగు ఆనందం
నిమిషం నిమిషం పరుగు ఆనందం

**రాళ్లబండి సంగం నాయుడు**

# చిరంజీవులు





## కన్నెగంటి హనుమంతు

పలనాడు నేల...ఎండలకు మరో పేరు.

కానీ 1921 చివరి దశలో అక్కడి ప్రజల మనసులు ఎండల కన్నా మండుతున్నాయి.

పలనాడు పరిసరాల్లోని గ్రామాలు... ఎండిన నేల, పగిలిన మట్టికొండలు, పొలాల్లో అలసిన ఎద్దులు... కానీ ఆ కష్టాలన్నిటికంటే పెద్ద భారంగా మారింది ఒక పదం..."పుల్లరి". పశువులకు కూడా పన్ను.

మించాల పాడు గ్రామం లో ఒక రోజు ఉదయం, సూర్యుడు ఇంకా మెల్లగా పైకి ఎగబాకుతున్నప్పుడు, ఒక రైతు తన ఎద్దును చెరువుకి తీసుకెళ్తున్నాడు. ఎద్దు నెమ్మదిగా నడుస్తోంది. దాని కళ్ళలో అలసట.

అప్పుడే దారి మధ్యలో ఇద్దరు సిపాయిలు అడ్డం నిలిచారు.

"ఏయ్! పుల్లరి కట్టావా?" అని గట్టిగా అడిగాడు ఒకడు.

రైతు దండం పెడుతూ ... "దొరా... ఇంకా పంట రాలేదు.... ఈసారి వర్షం కూడా..."

ఛేళ్ళుమంటూ ఒక చెంపదెబ్బ.... అతను కింద పడిబడిపోయాడు.

"పంట వచ్చినా....రాకపోయినా.... పన్ను తప్పదు!" అన్న సిపాయి కేక గర్జనలా వినిపించింది.

ఆ దృశ్యం దూరంగా ఒక చెట్టు నీడలో నిలబడి చూస్తున్నాడు ఒక యువకుడు.

అతని పిడికిళ్ళు బిగుసుకున్నాయి. కళ్ళు ఎర్రబడ్డాయి,అతనే.....కన్నెగంటి హనుమంతు.

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం పై పిడికిలి బిగించిన తొలితరం వీర విప్లవ సేనాని.

గుంటూరు జిల్లా దుర్గి మండలం పరిధిలోని మించాలపాడు గ్రామంలో సామాన్య తెలగ కుటుంబంలో వెంకటప్పయ్య, అచ్చమ్మ అనే పుణ్య దంపతులకు పుట్టిన అసమాన స్వాతంత్ర్య సమరయోధుడు.

అతని మనసులో , "ఇది న్యాయం కాదు." అన్న మాట మాత్రమే మారుమోగసాగింది.



# చిరంజీవులు

ఆ రాత్రి గ్రామం అంచున ఉన్న పెద్ద మర్రి చెట్టు కింద ప్రజలు గుమికూడారు. వెలుతురుకోసం ఒక చిన్న మంట. అంతా నిశ్శబ్దం.

"ఇది ఏంటి బాబాయ్?" ఒక రైతు బాధగా అన్నాడు."మన పశువులకి కూడా పన్నా?" ఇంకొకడు తల పట్టుకున్నాడు.

"బ్రతకడం కష్టమైపోయింది రా.... ఇప్పుడు గౌరవం కూడా పోతుంది?"ఒక వృద్ధుడు నిట్టూర్చాడు.

ఆ సమయంలో హనుమంతు నెమ్మదిగా లేచాడు.

అతని స్వరం మృదువుగా మొదలై...క్రమంగా కఠినంగా మారింది."మనం పేద వాళ్ళం కావచ్చు.కానీ మనకు గౌరవం ఉంది. ఆ గౌరవం అమ్ముకోవడం మన చేత కాదు." అందరూ అతని వైపు చూశారు.

"మరి ఏం చేయాలి?" ఒక యువకుడు అడిగాడు.

హనుమంతు కళ్ళలో అగ్ని కురవసాగింది.

"పుల్లరి కట్టం....ఎట్టి పరిస్థితుల్లోనూ కట్టం!"

ఆ మాట ఒక్కసారిగా గాలిలో విస్తరించింది. కొందరికి భయం...మరికొందరికి ధైర్యం.

ఒక మహిళ ముందుకు వచ్చి, "అయితే వాళ్లు పశువులు తీసుకెళ్తే?" భయంతో అన్నది

హనుమంతు నిశ్శబ్దంగా ఆమెను చూసి, "గాంధీజీ బాటలో నడుద్దాం. మనమంతా ఒక్కటిగా ఉంటే... వాళ్లు ఏం చేయలేరు." అన్నాడు.అతను అక్కడితో ఆగలేదు.1922 ప్రారంభ కాలం అది.దానితో మాచర్ల తాలూకా పరిసరాల్లో పరిస్థితులు మారాయి. ప్రతి ఊరిలో ఒకే మాట."పుల్లరి కట్టం!"

పశువులు మేత మేస్తున్నా... ఎవరూ పన్ను చెల్లించలేదు. రైతులు, కాపరులు... అందరూ ఒకటయ్యారు.

బ్రిటిష్ అధికారుల కార్యాలయంలో ఆందోళన పెరిగి పోసాగింది.

"ఈ తిరుగుబాటు పెరుగుతోంది, ఇది చిన్న విషయం కాదు," అన్నాడు ఒక అధికారి.

ఇంకొకడు మ్యాప్ మీద చూపిస్తూ , "పలనాడు మొత్తం ప్రభావితమవుతోంది." అన్నాడు.

ఒక రోజు మధ్యాహ్నం. గ్రామంలో పిల్లలు ఆడుకుంటున్నారు. మహిళలు నీళ్లు మోస్తున్నారు. ఒక్కసారిగా గుఱ్ఱాల డెక్కల శబ్దం.సిపాయిలు గ్రామంలోకి దూసుకొచ్చారు.

హనుమంతు అనేక మంది యువకులను కలుపుకొని ఒక దండుగా కదిలాడు. తెల్లవారిపై దండయాత్ర కు ఉద్యుక్తుడయ్యాడు. ఉడుకు రక్తం కలిగిన యువకులు ఆయన వెంట నడిచారు.

"పుల్లరి కట్టని వాళ్ల పశువులు స్వాధీనం!" అని ఒక అధికారి గట్టిగా కేక వేసాడు.

మహిళలు పిల్లలను వెనక్కి లాగారు. కన్నెగంటి హనుమంతు అప్పుడే జనసమూహం మధ్య నుంచి ముందుకు వచ్చాడు.శక్తివంతమైన బ్రిటిష్ పాలనా వ్యవస్థపై తన ధిక్కార స్వరం వినిపిస్తూ... "ఈ చెట్టు నువ్వు పెట్టావా? విత్తు నువ్వు పెట్టావా? నారు నువ్వు పోశావా? నీరు నువ్వు పెట్టావా? మా జీవగడ్డపై నీకేక్కడి నుంచి వచ్చింది పెత్తనం?" అనే పిడుగుల్లాంటి ప్రశ్నలతో కన్నెగంటి ఘర్జించాడు.

బ్రిటీషు అధికారులు బెదిరించబోయారు. "ఈ పశువులు మా జీవితం, మీకు తీసుకెళ్లే హక్కు లేదు." అన్నాడు గంభీరంగా.

సిపాయి వ్యంగ్యంగా, "మేము ప్రభుత్వం. మాకు అన్నీ హక్కులు ఉన్నాయి." నవ్వాడు.

హనుమంతు ఒక్క అడుగు ముందుకు వేసాడు. "ప్రజల కష్టం దోచుకునే హక్కు ఎవరికీ లేదు."

వాతావరణం ఒక్కసారిగా గట్టిగా మారింది. "మేము పుల్లరి కట్టం!" ఒక రైతు వెనక నుంచి అరిచాడు.

"ఎవరైనా తీసుకెళ్తే... చూస్తాం!"ఇంకొకడు.వేల పిడికిళ్ళు గాలిలోకి ఎగిశాయి.

తెల్ల వారి సైన్యం వెనక్కు తగ్గింది హనుమంతు సైన్యం విజయంసాధించింది

# చిరంజీవులు

పెద్దతరం నిండు మనసుతో కన్నెగంటి నాయకత్వాన్ని అంగీకరించారు. ఆశీర్వదించారు. మహిళలు, వృద్ధులు నైతిక మద్దతు ఇచ్చారు. పలనాడు సీమలో కన్నెగంటి ప్రతాపం ప్రారంభమైంది. తెల్ల వారి సైన్యం తెల్ల మొఖం వేసింది. వారి కుయుక్తులు కన్నెగంటి సాహసం నిబద్ధత ముందు తుత్తునీయలు అయ్యాయి.

కొన్ని రోజుల తరువాత ప్రతీ ఊరిలో నిరసనలు. పశువులు స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు విఫలమయ్యాయి.

బ్రిటిష్ అధికారులకు అసహనం పెరిగిపోయింది.

బ్రిటిష్ జనరల్ టి. జి. రూథర్ ఫర్డ్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వెర్నర్ కొంత మంది స్థానిక వంచకులను చేరదీసాడు. ఎప్పటికప్పుడు కన్నెగంటి కదలికలు తెలుసుకొని ఆయనను మట్టు బెట్టాలని ప్రయత్నాలు చేసాడు. తమ వీరబిడ్డడు కన్నెగంటిని ప్రజలే కాపాడు కొన్నారు.

తన పన్నాగాలు సాగకపోవడంతో "ఆ హనుమంతుని పట్టుకోవాలి."ఊగిపోయాడు బ్రిటిష్ జనరల్ టి. జి. రూథర్ ఫర్డ్.

రూథర్ ఫర్డ్ ఆ ఊరి కరణం ద్వారా హనుమంతును ప్రలోభాలతో లొంగదీయాలని చూశాడు. కరణం ద్వారా వర్తమానం పంపాడు. దుర్గి ఫిర్కకు కన్నె గంటిని జమిందార్ గా చేస్తామన్నారు. ఇష్టం వచ్చినంత శిస్తు వసూలు చేసుకోవచ్చని ఆశ పెట్టారు. కానీ నిష్కళంక దేశభక్తుడైన కన్నెగంటి తాను నీచుడిని కాననీ, నా తోటి భారతీయులను వంచించి నెత్తుటి కూడు తిననని తెగేసి చెప్పాడు.హనుమంతుదేశభక్తి ముందు బ్రిటీషు వారికుట్రలు నడవలేదు.

1922 ఫిబ్రవరి 26 ఉదయం కొందరు అటవీ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులు మించాల పాడు గ్రామానికి వచ్చి హనుమంతును కలిసి పుల్లరి కట్టకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందని హెచ్చరించారు. అప్పటికే గాంధీజీ సహాయ నిరాకరణోద్యమాన్ని విరమిస్తూ నిర్ణయం తీసుకొని వున్నారు కనుక పుల్లరి చెల్లించడానికి అభ్యంతరం లేదని కన్నెగంటి చెప్పారు. గ్రామస్తులందరి పుల్లరి కట్టడానికి తాను సిద్ధంగా ఉన్నానని వారికీ చెప్పి పంపారు.

అదే రోజు మధ్యాహ్నం మహాశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకొని ముటుకూరు లింగం కోటయ్య అధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభ కోటప్పకొండకు బయలుదేరింది. మించాలపాడుతో సహా చుట్టు పక్కల గ్రామాలలోని యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కన్నెగంటి అనుచరులు, అభిమానులు కాంగ్రెస్ ప్రభతో కలసి వెళ్ళారు. గ్రామాల్లో మహిళలు, వృద్ధులు మాత్రమే ఉన్నారు. అదే అదనుగా భావించిన బ్రిటిష్ సేనలు గ్రామాన్ని దిగ్బంధం చేసాయి. పశువులను మందగా చేసి తోలుకు పోయేందుకు ప్రయత్నిస్తున్నారు.

సిపాయిలు తుపాకులు బిగించారు. అడ్డువచ్చిన వారిని తుపాకి మడమలతో కొట్టి హింసించారు. విషయం తెలుసుకొని అధికారులతో మాట్లాడి పుల్లరి చెల్లించి రావడానికి కన్నెగంటి ఆ దిశగా వెళ్ళాడు.

"ఆగండి. ఎవరిని హింసించకండి. పుల్లరి చెల్లించడానికి మేము సిద్ధం" అని ఆయన సైగలు చేస్తున్నావారు లక్ష్య పెట్టలేదు.

అక్కడ ఉన్న వాళ్ళ "వెనక్కి వెళ్లండి!" అని హనుమంతును హెచ్చరించారు.

హనుమంతు చేయిని ఎత్తి ప్రజలను ఆపాడు.

"ఎవరూ ముందుకు రావద్దు... మనం రక్తపాతం కోరుకోవడం లేదు."అతని మాటలకు అందరూ ఆగిపోయారు. కానీ కళ్ళలో మాత్రం ఆగ్రహం.

"హనుమంతు ఇతనేనా ?" అక్కడ ఉన్న బ్రిటీషు తొత్తులను అడిగారు బ్రిటీషు సిపాయిలు.

ఇంతలో కరణం అతనే హనుమంతు అని బ్రిటీషు సిపాయిలకు చూపాడు. ఆ సమయంలో హనుమంతు ముందుకు నడిచాడు.

"ఇక్కడే ఉన్నాను."

అధికారి అతన్ని కోపంగా చూసాడు.

"నువ్వే ప్రజలను రెచ్చగొడుతున్నావా?"

"నిజం చెప్పడం రెచ్చగొట్టడమైతే. అవును." హనుమంతు చిరునవ్వు తో అన్నాడు.

అధికారి కోపంతో, "పట్టుకో!" కేక వేసాడు.

సైనికులు ముందుకు వచ్చారు.

ఆ క్షణం.... గ్రామ ప్రజలు కూడా ముందుకు వచ్చారు.

"మా నాయకుడిని తీసుకెళ్లలేరు!" అని అరిచారు.ఘర్షణ ఒక్కసారిగా పెరిగింది.

ఒక సిపాయి తుపాకీ ఎత్తాడు. "వెనక్కి వెళ్లండి!"

హనుమంతు గట్టిగా అన్నాడు. "ఆగండి!"

అందరూ ఒక్కసారిగా నిశ్శబ్దం అయ్యారు.

అతను జనాల వైపు తిరిగి అన్నాడు. "మీరు వెనక్కి వెళ్లండి. మీ కోసం నేనుఉన్నాను."

ఒక వృద్ధుడు ఏడుస్తూ, "బిడ్డా...నువ్వు వెళ్లిపోతే మేమేమవుతాం?" అన్నాడు.

హనుమంతు కాసేపు ఆగి... "మీరు నిలబడితే నేను బతికినట్టే." అని అన్నాడు.

అధికారి వైపు తిరిగి "నన్నే తీసుకెళ్లండి. వాళ్లను వదిలేయండి." అన్నాడు.

అధికారి కాసేపు అతని కళ్ళలోకి చూసాడు."నీ ధైర్యం నీకే శాపం అవుతుంది," అన్నాడు.

హనుమంతు ప్రశాంతంగా జవాబిచ్చాడు. "ప్రజల కోసం చనిపోవడం...శాపం కాదు."

అంతే...... మాటామంతి లేకుండా, ముందస్తు హెచ్చరిక లేకుండా కన్నెగంటిని బ్రిటిష్ సేనలు చుట్టు ముట్టాయి. శిస్తు కట్టడానికి మేము సిద్ధం అని చెబుతున్నా వినకుండా కన్నెగంటిపై కాల్పులు జరిపారు. 26 తూటాలు కన్నెగంటి శరీరంలోకి దూసుకుపోయాయి

"హనుమంతును కాల్చారు ."ఆ మాట విన్న వెంటనే....ఒక మహిళ కేక వేసింది. ఒక వృద్ధుడు నేలపై కూర్చున్నాడు.

పిల్లలు అర్థం కాక ఒకరినొకరు చూసుకున్నారు.

ఒక చిన్న పిల్లవాడు "అమ్మా... హనుమంతును ఎందుకు కాల్చారు ?" అని తన తల్లిని అడిగాడు.

"మన గౌరవం కోసం నిలబడినందుకు ."ఆమె కన్నీళ్లు తుడుచుకుంటూ అన్నది.

ఆయన తోపాటే వున్న ఇంటి పాలేరు ఎల్లంపల్లి శేషయ్యను కూడా పాశవికంగా కాల్చి చంపారు. రక్తం మడుగులలో పడి ఉన్న కన్నెగంటి చుట్టూ వలయంలా సేనలు నిలబడి గ్రామస్తులను దరిచేరనివ్వలేదు. కన్నెగంటి హాహాకారాలు చేస్తున్నా ఆసుపత్రికి తరలించ నివ్వలేదు. దాహం అని అరుస్తున్నా మంచి నీరు ఇవ్వలేదు. తమ ప్రియతమ నాయకుడికి గ్రామస్థులు మంచి నీరు ఇవ్వబోగా బ్రిటిష్ తొత్తులు అడ్డుకున్నారు. హనుమంతు భార్య గంగమ్మ తెచ్చిన నీటిని నేల పాల్జేశారు.

ఈ దాష్టీకం సహించలేని గ్రామస్థులు కారం, బరిశలు, విల్లంబులతో తిరగబడ్డారు. కాని సర్కారు సేనల బలం ముందు నిలవలేకపోయారు. ఆ రాత్రంతా గ్రామం పైబడి దోచుకున్నారు.సాయంకాలం 6 గంటలకు తుపాకి తూటాలకు గాయపడిన పల్నాడు సింహం కన్నెగంటి అర్ధరాత్రి వరకు శక్తి కూడదీసుకొని వందేమాతరం అని నినాదాలు చేస్తూనే ఉన్నాడు. అర్థరాత్రి దాటాక పల్నాటి వీరబిడ్డడు అమరుడయ్యాడు

పల్నాడు సీమలోని ప్రతి ఒక్కరు కన్నెగంటి మరణానికి కన్నీరు కార్చారు. ఆ మర్నాడు కోలగుంట్లలో హనుమంతు, మరో ఇద్దరి భౌతిక కాయాలను బ్రిటిష్ సేనలు పూడ్చి పెట్టి వెళ్ళాయి.

కాలం గడిచింది.దేశం మొత్తం స్వాతంత్ర్య ఉద్యమంలో మునిగిపోయింది.కానీ పలనాడు నేల ఇంకా ఒక కథ చెబుతుంది.ఎండిన నేలపై నిలబడి... పేద రైతుల మధ్య పెరిగి...ఒక సాధారణ మనిషి.... బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలబడ్డాడు.

పుల్లరి అనే పదానికి అర్థం .... పన్ను కాదు... ఇది అన్యాయం అంటూఎదిరించాడు. అంతేకాదు ఒక తిరుగుబాటు.... ఒకధిక్కార స్వరం వినిపించాడు.

ఆ స్వరం ఇంకా ఆ మట్టిలో ఉంది....ఆ గాలిలో ఉంది... మన చరిత్రలో ఉంది.అలాంటి వారిని మనం మరవవద్దు.

**కుంతి(కె.కౌండిన్యతిలక్)**





# నూతిలో నీళ్ళు

. అనగనగా ఒక జమిందారు రైతుకి ఒక నుయ్యి అమ్మాడు.

ఆ రైతు మన్నాడు నూతిలోంచి నీళ్ళు తీసుకోవడానికి వెళ్తే జమిందారు ఆపేసాడు. "నేను నీకు నుయ్యి అమ్మాను కానీ, అందులోని నీళ్ళు అమ్మలేదు, అవి నావి. ఆ నీళ్ళు కావాలంటే తగిన రొక్కం ఇచ్చి నీళ్ళు తోడుకో!" అన్నాడు.

రైతుకి జమిందారు వేసిన ఎత్తుపై కోపం వచ్చింది. జమిందారుకి, రైతుకి గొడవ మొదలైంది.

మధ్యవర్తిగా బీర్బాల్ ని సమాధానం చెప్పమన్నారు.

బీర్బల్ కొంచం సేపు ఆలోచించి, జమిందారు తో ఇలా అన్నాడు, "సరే, నువ్వు నుయ్యి ఒక్కటే అమ్మావు, నీళ్ళు అమ్మలేదని ఒప్పుకుందాము. కాని అలా అయితే నీకు నూతిలో నీళ్ళు పెట్టుకునే అరహత లేదు. నీ నీళ్లన్నీ వెంటనే ఇంకెక్కడికైనా మార్చోకో. లేదా, రైతుకి నువ్వే నూతిలో నీళ్ళు పెట్టుకుంటున్నందుకు అద్దె ఇవ్వాలి." ఇలా బీర్బల్ తీర్మానం ఇచ్చాడు.

బీర్బల్ తెలివి తేటల మూలంగా తన దగా విఫలం అయ్యిందని జమీందారు కి అర్థం అయ్యింది. గొడవ మానేసి నూతిలోని నీళ్ళు కూడా రైతువే అని ఒప్పుకున్నాడు.

★★★

# విహారి



# నేషనల్ సైన్స్ సెంటర్, గౌహతి

నేషనల్ సైన్స్ సెంటర్ (National Science Centre), గౌహతి (దీనిని రీజనల్ సైన్స్ సెంటర్ అని కూడా పిలుస్తారు) భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అద్భుతమైన విజ్ఞాన ప్రదర్శన కేంద్రం. విద్యార్థులకు మరియు సందర్శకులకు సైన్స్, టెక్నాలజీలను సులభంగా అర్థమయ్యేలా చేయడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.

1994 మార్చి 15న ప్రారంభమైనప్పటి నుండి, ఈ కేంద్రం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సాధారణ ప్రజలకు ఒక ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఇది పరస్పర సంభాషణ మరియు వినోదాత్మక అనుభవాల ద్వారా విజ్ఞాన శాస్త్రాన్ని నేర్చుకోవడానికి ఒక చైతన్యవంతమైన వేదికగా పనిచేస్తుంది.

పూర్వం గౌహతి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంగా పిలువబడిన ఇది, ఈశాన్య భారతదేశంలో మొట్టమొదటి విజ్ఞాన కేంద్రంగా ఘనతను కలిగి ఉంది. దీనిని అప్పటి అస్సాం ముఖ్యమంత్రి, దివంగత హితేశ్వర్ సైకియా ప్రారంభించినప్పటికీ, అధికారిక ప్రారంభోత్సవానికి చాలా కాలం ముందే, 1990లో విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల కోసం దీని విద్యా కార్యకలాపాలు మొదలయ్యాయి.

దాని పెరుగుతున్న పాత్ర మరియు ప్రభావాన్ని గుర్తించి, ఈ కేంద్రాన్ని 7 జనవరి, 2024న అధికారికంగా జాతీయ స్థాయికి ఉన్నతీకరించి, తదనంతరం దీనికి గౌహతి జాతీయ విజ్ఞాన కేంద్రంగా నామకరణం చేశారు. ఈ కేంద్రంలో విజ్ఞాన శాస్త్రాన్ని సులభంగా అర్థమయ్యేలా మరియు ఆసక్తికరంగా మార్చే భాగస్వామ్య ప్రదర్శనలతో కూడిన అనేక శాశ్వత గ్యాలరీలు ఉన్నాయి. తన ప్రదర్శనలతో పాటు, ఇది ముఖ్యంగా విద్యార్థుల కోసం విస్తృత శ్రేణి విద్యా కార్యక్రమాలను మరియు కార్యకలాపాలను నిర్వహిస్తుంది. దీని లక్ష్యం శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం మరియు అనధికారిక, ఇంటరాక్టివ్ పద్ధతిలో విజ్ఞాన శాస్త్ర విద్యను అందించడం.

# విహారి

ఈ కేంద్రంలో ఒక ఇన్నోవేషన్ హబ్ కూడా ఉంది, ఇక్కడ విద్యార్థులు వార్షిక సభ్యత్వాలు తీసుకుని, వారాంతాల్లో నిపుణులైన మార్గదర్శకుల పర్యవేక్షణలో సృజనాత్మక ప్రాజెక్టులపై పని చేయవచ్చు.

హోలీ’ మరియు ‘దీపావళి’ రోజులు మినహా, ప్రతిరోజూ ఉదయం 9:30 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు సందర్శకుల కోసం తెరిచి ఉంటుంది . టికెట్ కౌంటర్ సాయంత్రం 5:30 గంటలకు మూసివేయబడుతుంది .

★★★










# దురాశ దుఃఖానికి చేటు

వింధ్యారణ్యం అనే ప్రాంతంలో భైరవుడు అనే పేరుగల వేటగాడు ఉండేవాడు. రోజూ అడవికి వెళ్ళి, రకరకాల ఆహార పదార్థాలను సేకరించి, వాటితో తన కుటుంబాన్ని పోషించేవాడు. అడవిలో దొరికే ఆకులు, దుంపలు, కాయలు, పండ్లు, తేనె, వెదురు బియ్యం లాంటి వాటన్నింటి కంటే భైరవుడికి... కుందేలు, జింక, అడవిపంది వంటి జంతువుల మాంసమంటే భలే ఇష్టం.

ఒకరోజు ఒక బలసిన జింకను వేటాడి చంపిన భైరవుడు, ఇంటిల్లిపాదీ ఆనందంగా విందు చేసుకోవచ్చనే సంతోషంలో దాన్ని భుజంపైన వేసుకొని తన ఇంటి దారి పట్టాడు. అయితే ఆ అడవి మార్గంలో అతనికి అనుకోకుండా బాగా మదించి, కోరలు ఉన్న అడవి పంది ఒకటి కనిపించింది.

భైరవుడు తన భుజం మీది జింక శవాన్ని నేలపైకి దించి, తన విల్లమ్ములు తీసుకుని పదునైన బాణంతో ఆ అడవి పంది రొమ్మును గాయపరిచాడు. అసలే కోపం, మొండితనం ఎక్కువగా ఉండే అడవిపంది గాయాన్ని లెక్కచేయకుండా వేగంగా పరుగెత్తుకొచ్చి భైరవుడి పొట్టను కోరలతో చీల్చి చెండాడి, చంపివేసింది. తర్వాత గాయం బాధ ఎక్కువై అది కూడా చచ్చిపోయింది. భైరవుడు, అడవిపందిల తొక్కిసలాటలో అటుగా వచ్చిన పాము కూడా చనిపోయింది

ఇంతలో క్షుద్రబుద్ధి అనే నక్క ఆహారం వెదకుతూ అటుకేసి వచ్చింది. చచ్చిపడి ఉన్న వేటగాడు, జింక, పంది, పాము దానికి కన్నుల విందుగా కనిపించాయి. నక్కలు స్వయంగా వేటాడలేవు కాబట్టి... పులి, సింహం లాంటి జంతువులు చంపి తిని వదలిన అవశేషాలను, జీవుల శవాలను తిని తృప్తి పడతాయి. అందుకే ఒకేసారి నాలుగూ చనిపోయి కనిపించే సరికి క్షుద్రబుద్ధి ఎగిరి గంతులు వేసింది.

దగ్గరికెళ్లిన నక్క ఇలా ఆలోచించింది "ఈ మనిషి శవం ఒక మాసం పాటు తినొచ్చు. జింక, పంది శవాలను రెండు నెలల పాటు భోంచేయవచ్చు. ఈ పాము తలను తీసేసి ఒక రోజంతా కడుపునింపుకోవచ్చు. అంటే మూడు నెలల ఒక్క రోజు పాటు ఆహారం గురించి వెదికే పనే లేదన్నమాట. మరి ఈ పూట మాటేమిటి? ఆ! ఈ వేటగాని


# తెనాలిరామకృష్ణ కథలు

ధనుస్సుకు కట్టివున్న కమ్మని వాసన వేస్తున్న, నరాలతో చేసిన అల్లెత్రాటిని తింటే సరిపోతుంది.” అనుకుంది.

అనుకున్నదే తడవుగా నక్క వింటిని సమీపించి, లాగి బిగించి ఉన్న దాని నరాలతో చేసిన అల్లెత్రాడును కొరికింది. అంతే...! పదునైన “వింటి కోపు” దాని శరీరంలో గుచ్చుకుంది. బాధతో విలవిలలాడుతూ... తన దురాశకు చింతిస్తూ నక్క ప్రాణాలు విడిచింది. ఇప్పుడక్కడ నక్కతో కలిపి ఐదు శవాలు పడి ఉన్నాయి.

భైరవుడు ఒక జింక చాలదని అడవిపందిని వేటాడబోయి చనిపోయాడు. నక్క ఎలాంటి కష్టం లేకుండా మూడు నెలల పాటు తిండి దొరికించుకుని కూడా, పిసినారి తనంతో వింటినారిని కొరికి, తానూ శవంగా మారింది. దీన్నిబట్టి మీకెమర్థమయ్యింది పిల్లలూ...! దురాశ దుఃఖానికి చేటు. మానవుడు ఆశాజీవే కానీ అత్యాశ పనికిరాదు.

★★★★





## సుమతీ శతకం

బలవంతుడు నాకేమని
పలువురితో నిగ్రహించి పలుకుట మేలా
బలవంతమైన సర్పము
చలిచీమలచేత జిక్కి చావదె సుమతీ !

తా. నేను బలవంతుడను నాకేమి భయమున్నది అని చాలామందితో నిర్లక్ష్యముచేసి పలికి విరోధము తెచ్చుకొనుట మంచిదికాదు. అది యెప్పుడును హానిని కలిగించును. మిక్కిలి బలముగలిగిన సర్పముకూడా చలిచీమలకు లోబడి చచ్చుచుండుటలేదా?



# పిల్లలకు డబ్బు విలువ నేర్పు దాం

ముడి పదార్థాలకూ, పనిముట్లకూ, 2 తేడాలు వుంటాయి.

1) బట్టతో చొక్కా తయారైతే, ఆ బట్టే చొక్కాగా మారిపోతుంది. చొక్కాని కుట్టిన దారం కూడా చొక్కాలోకి చేరిపోతుంది. అలాగే, చెక్కతో కుర్చీ తయారైతే, ఆ చెక్కే కుర్చీగా మారిపోతుంది. మేకులు కూడా కుర్చీలోకి చేరిపోతాయి. కానీ, 'పనిముట్ల' సంగతి అలా వుండదు. బట్టని కత్తిరించే కత్తెర గానీ, బట్టని కుట్టే సూది గానీ, చొక్కా లోకి చేరవు. అవి చొక్కాలో వుండిపోవు. కుర్చీని తయారుచేసే సుత్తీ, కత్తీ, రంపం లాంటి పనిముట్లేవీ కుర్చీలోకి చేరవు. ఇది, ముడి పదార్థాలకూ, పనిముట్లకూ, మొదటి తేడా.

2 ) బట్టా, దారం – అనే ముడి పదార్థా లతో చొక్కాని తయారుచేసినప్పుడు, ఆ ముడి పదార్థాల ఆకారాలు మారిపోతాయి. బట్ట, బట్టగా వుండదు. దారం, దారంగా వుండదు. వాటి ఆకారాలు, చొక్కా ఆకారం లోకి మారిపోతాయి. అలాగే, చెక్క ముక్క లతో కుర్చీని చేసినప్పుడు, చెక్క ముక్కల ఆకారాలన్నీ కుర్చీ ఆకారంలోకి మారి పోతాయి. ఏ ముడి పదార్థం సంగతైనా ఇంతే. కానీ, పనిముట్ల సంగతి అలా కాదు. కొత్త వస్తువు తయారయ్యేటప్పటికి, పని ముట్ల ఆకారాలు మారవు. అవి, ఎప్పటి ఆకారాల తోటే వుండి పోతాయి. బట్టని కత్తిరించాక కూడా కత్తెర, కత్తెర లాగే వుంటుంది. కుర్చీని చేశాక కూడా సుత్తి, సుత్తి లాగే వుంటుంది. అలాగే, నాగలీ, మగ్గం, రంపం లాంటి ఏ పనిముట్టు అయినా, అది ఎంత పాత బడిపోయినా, వాటి ఆకారాలు ఎప్పటిలాగే వుంటాయి. – ఇది, ముడి పదార్థాలకూ, పనిముట్లకూ, రెండో తేడా.

ఈ తేడాల్ని బట్టి, ఏదైనా కొత్త వస్తువు తయారయ్యేటప్పుడు, అక్కడ ఏ వస్తు వులు ముడి పదార్థాలుగా వున్నాయో, ఏ వస్తువులు పనిముట్లుగా వున్నాయో, అర్థం చేసుకోవచ్చు.

వస్తువుల్ని తయారు చెయ్యాలంటే, ముడి పదార్థాలూ, పనిముట్లూ, కావాలి కదా? కానీ, కొన్ని రకాల వస్తువులు తయా రవ్వాలంటే, ఆ రెండు రకాలే చాలవు. ఇంకో రకం వస్తువులు కూడా కావాలి. వాటి పేరు 'సహాయక పదార్థాలు'. అంటే, సహాయం చేసే పదార్థాలు. ఇవి, ముడి పదార్థాలూ కావు, పనిముట్లూ కావు. కానీ, కొన్ని వస్తువులు తయారవడానికి ఇవి కూడా కావాలి. ఇవి ఏమిటో చూడాలంటే, 6 మొదట వంటింట్లోకి వెళ్ళి 'వంట పని' ని చూస్తే, ఇవి తేలిగ్గా అర్థమవుతాయి.



# ఆర్థిక శాస్త్రం

'అన్నం' తయారవ్వాలంటే, ఏమేమి కావాలి? ముందు, 'బియ్యం' కావాలి. అవి అన్నంగా ఉడకటానికి 'నీళ్ళు' కావాలి. ఆ రెండూ కలిసి, 'అన్నం' అవుతుంది. అంటే, బియ్యమూ నీళ్ళూ, అన్నానికి, ముడి పదార్థాలు.

ఈ 'వంట పని' జరగడానికి ఇంకా ఏం కావాలి? – 'గిన్నెలు' కావాలి. 'పొయ్యి' కావాలి. ఇవి పనిముట్లు.

అంతేనా? ముడి పదార్థాలూ, పని ముట్లూ వుంటే, అన్నం తయారైపోతుందా? –అప్పుడే కాదు. పొయ్యి మండడానికి కట్టెలు కావొద్దూ? పొయ్యి మీద పెట్టిన బియ్యం ఉడకాలంటే, కట్టెలు మండి పోయి బూడిదై పోతాయి. ఈ కట్టెలు ఏమిటి? ముడి పదా –కాదు. ర్థాలా? ఇవి, అన్నంలో కలిసి వుండవు కాబట్టి, ఇవి ముడి పదార్థాలు కావు. అయితే, కట్టెలు – పనిముట్లా? కాదు. వాటి ఆకారాలు మారకుండా వుండవు కదా? మంటలో కట్టెల ఆకారాలు మారిపోతాయి కదా? కాబట్టి, అవి పని ముట్లు కూడా కావు.

అయితే మరి కట్టెలు ఏమిటి? అవి ఏ కోవలోకి వస్తాయి? వాటిని, 'సహాయక పదార్థాలు' – లేదా, 'సహాయక వస్తువులు' అనాలి. కట్టెలతో కాకుండా కిరసనాయి లుతో గానీ, గ్యాస్తో గానీ, పొయ్యి మండ వచ్చు. మంట కోసం అవసరమయ్యేది ఏదైతే అదే సహాయక పదార్థం. అది, ముడి పదార్థమూ కాదు, పనిముట్టూ కాదు. –

ఎంగిలి గిన్నెల్ని కడిగి శుభ్రం చెయ్యా లనుకుందాం. ఈ గిన్నెల్ని కడిగే పనిలో ముడి పదార్థాలు ఏవి? పనిముట్లు ఏవి? సహాయక పదార్థాలు ఏవి? ఆ కడిగే పని, ఎంగిలి గిన్నెల మీదే జరుగుతుంది.

కాబట్టి, ఆ ఎంగిలి గిన్నెలే – ముడి పదార్థాలు. ఆ ఎంగిలి గిన్నెల పక్కన, ఒక బిందెతోనో, బకెట్టు తోనో, నీళ్ళు పెట్టుకోవాలి.ఆ నీళ్ళతో ఆ గిన్నెల్ని కడగాలి. ఆ బిందెగానీ, బకెట్టు గానీ, ఆ కడుగుడు పని కోసంఅవసరమయ్యే పనిముట్లు. ఆ గిన్నెల్ని తోమడానికి అవసరమయ్యే బూడిదా,చిట్టూ, సబ్బూ వంటివి, సహాయక పదార్థాలు. ఆ గిన్నెల్ని కడిగే నీళ్ళు కూడా సహాయక పదార్థమే. ఆ తోమడం, కడగడంఅయ్యేటప్పటికి, ఆ గిన్నెలు, శుభ్రపడ్డ గిన్నెలుగా మారతాయి. ఆ శుభ్రపడ్డ గిన్నెలు,ఆ కడుగుడు పని వల్ల తయారైన కొత్తవస్తువులు! ఆ కడుగుడు పనులు జరగడానికి, ముడి పదార్థాలూ, పనిముట్లూ,సహాయక పదార్థాలూ, అన్నీ వుంటాయి.

★★★★

# సైనిక కార్యకలాపాల కోసం హ్యూమనాయిడ్ రోబో

అద్భుత ఆవిష్కరణలతో భారత సైనిక బలగాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) శాస్త్రవేత్తలు మరో సరికొత్త ఆవిష్కరణ దిశగా అడుగులు వేస్తున్నారు. సరిహద్దుల్లో నిర్వహించే క్లిష్టమైన సైనిక కార్యకలాపాల్లో మానవ ప్రమేయాన్ని తగ్గించి, ప్రాణనష్టాన్ని నివారించాలన్న లక్ష్యంతో హ్యూమనాయిడ్ రోబోను అభివృద్ధి చేస్తున్నారు సైనికుల మాదిరిగా నడు స్తూ మానవ ఆదేశాలను స్వీకరించి సంక్లిష్టమైన బాధ్యతలను నిర్వర్తించగలిగే ఈ రోబోను డీఆర్‌డీవో ఆధ్వర్యంలోని కీలక రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఇంజినీర్స్) ల్యాబ్ అభివృద్ధి చేస్తున్నట్టు అధికారులు శనివారం వెల్లడించారు. గత నాలుగేండ్ల నుంచి తమ బృందం ఈ హ్యూమనాయిడ్ రోబో ప్రాజెక్టులో నిమగ్నమైనట్టు ఆర్‌అండ్‌డీఈ (ఇంజినీర్స్)లోని సెం టర్ ఫర్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ ఫర్ అడ్వాన్స్‌డ్ రోబోటిక్స్ గ్రూప్ డైరెక్టర్ ఎస్ఈ తలోల్ తెలిపారు.

అటవీ, పర్వత ప్రాంతాల్లాంటి కఠిన భూభాగాల్లో సైతం పనిచేయగలిగే విధంగా అభివృద్ధి చేశామని, అంతర్గత పరీక్షల్లో అవి కొన్ని పనులను విజయవంతంగా నిర్వర్తించగలిగాయని పీటీఐ వార్తా సంస్థకు వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న ఈ రోబోను ఇటీవల పుణెలో నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌లో ప్రదర్శించామని, ఆపరేటర్ ఆదేశాలను అర్థం చేసుకుని, వాటిని సమర్థంగా అమలు చేయగలిగేలా ఈ రోబోను తీర్చిదిద్దడంపై తమ బృందం దృష్టి సారించినట్టు తలోల్ చెప్పారు.



# పరాశక్తి

పూర్వము నైమిశారణ్య మందు దివానంద స్వామి అనే ఓ కపట మునీశ్వరుడు ఉండేవాడు. అతను పరమశివుని గూర్చి గోరతపస్సు తన బొటనవేలు పై నిలువనా నిల్చొనిచేశాడు. అతని తపస్సు కు మెచ్చి ఆ శివ శంకరుడు ప్రత్యక్షమై"ఓ భక్తా! నీ తపస్సుకు నా మది పులకించింది.

ఏమాశించి ఈ తపస్సుకు శ్రీకారం చుట్టావని ప్రశ్నించగా!"ఓ శంకరా! అభయంకరా! నీ భక్తుల కోర్కెలు నీకు తెలియకుండా ఉంటాయా? అడిగావు కాబట్టి అర్థిస్తూ నా మదిలోని కోరికను వ్యక్త పరుస్తున్న. ఈ సమస్త లోకాల్లో ఉన్న ప్రాణుల చేతగాని, దేవతల, రాక్షసుల, మానవుల, కిన్నరకింపురుషుల చేతగాని నాకు ప్రాణహాని లేకుండా వరం ప్రసాదించండి మహాదేవా!"అని వేడుకోగా ఆ బోలా శంకరుడు వెనక ముందు ఆలోచించక తథాస్తు అంటూ వరం ప్రసాదించాడు. కపటియైన ఆ దుష్ట ముని వెంటనే వికటట్టహాసం చేస్తూ, ఇక నేనే సర్వలోకాలకు అధిపతిని. నన్ను జయించేవారు ఎవరు లేరు ఇక అంటూ వెంటనే స్వర్గంపై దండయాత్ర చేసి దేవతలందరినీ బంధించాడు. తన వంశ మూలపురుషుడైన విశ్వామిత్ర మహర్షి సృష్టించిన త్రిషంకు స్వర్గానికన్నా మిన్నదైన త్రికాల శంకు స్వర్గాన్ని తన మాయాజాలంతో సృష్టించాడు. దేవతలను, రాక్షసులను,మానవులను, కిన్నెర కింపురుషులను ఆ త్రిమూర్తులను పూజించ వద్దంటూ, త్రిమూర్తులను తన గర్భంలో బంధింపజేసి, తనను మాత్రమే పూజించాలంటూ, తాను సృష్టించిన త్రికాల స్వర్గంలోనే మీరంతా నా బందీలుగా ఉండాలంటూ ఆజ్ఞాపించాడు. అలా చేయకుండా ఎవరైతే వ్యతిరేకిస్తారో వారిని వెంటనే సంహరిస్తానని హిత బోధ చేశాడు. పాపం అనే బాధలను తట్టుకోలేక అంతా ఏం చేయాలో తోచక అందరూ నారద మహర్షి కలిసి సలహా చెప్పమని కోరారు."సమస్త లోక పూజనీయులైన ఓ భక్తులారా! ఈ దుష్టముని భారి నుండి రక్షించేవారు ఎవరూ లేరు. కేవలం ఇహపర లోకాలకు ఆది దేవతయైన ఆ ఒక్క పరాశక్తి మాత ఒక్కతే మిమ్ములను రక్షిస్తుంది. వెళ్లి ఆ మాతను శరణు వేడండి."అని నారద మహర్షి చెప్పగా, అందరూ వెంటనే కట్ట కట్టుకొని వెళ్లి ఆ జగన్మాతను ప్రార్థించి ఆ ముని బారి నుండిరక్షించి కాపాడమని వేడుకున్నారు. వారి కోరికను మన్నించి వెంటనే ఆ పరాశక్తి మాత ఆ దుష్టముని ఆశ్రమాన్ని చేరుకొంది. సమస్త లోకాలను పరిపాలించే ఆ త్రిమూర్తులను వెంటనే అతని గర్భం నుండి విడుదల చేయాలని, చర పట్టిన వారినందరిని వదలి వేయాలని హిత బోధ చేసింది. విర్రవీగి కండకావరంతో ఉన్న అదృష్టముని పరాశక్తి మాత మాటలను పెడ చెవిన పెట్టాడు.తన హితబోధను లెక్క చేయనందున పరాశక్తి మాత ఆ దుష్టమునిపై యుద్ధం ప్రకటించింది. ఇద్దరి మధ్య ఘోర యుద్ధం జరుగుటచే సమస్త లోకాలు దద్దరిల్లాయి. పరాశక్తి మాత యోగ మాయను తనలో ఆవహించమని కోరగా, వెంటనే యోగ మాయ మాతను ఆవహించింది. ఆ ముని మరణ రహస్యాన్ని దివ్య దృష్టితో గ్రహించి వెంటనే మునిపై వరుణాస్త్రన్ని ప్రయోగించింది. ఆ వరుణస్త్రాన్ని తుద ముట్టించేందుకు ఆముని అగ్ని అస్త్రాన్ని పరాశక్తిపై ప్రయోగించగా, అది వరుణాస్త్రాన్ని దిగమింగి పరాశక్తిని ఢీ కొట్టింది. పరాశక్తి కాలి బూడిదై వాయు అస్త్రంగా మారి ఆ ముని దేహ నవరంధ్రాల గుండా అతని గర్భంలోకి ప్రవేశించిత్రిమూర్తులను బయటకు నెట్టివేసి, అతని పొట్టను ఉబ్బించిపగిలేలా చేసింది. పాపం ఆ వాయు అస్త్ర ప్రభావంతో ఆముని మరణించాడు. అలా పరాశక్తి త్రిమూర్తులను,సమస్త లోకాలను కాపాడింది. బంధ విముక్తులైన వారంతా ఆ పరాశక్తి మాతను తమ భక్తి ప్రపత్తులతో వేనోళ్ళ కొలచి తరించారు .

**గుర్రాల లక్ష్మారెడ్డి**

# పెద్ద కథ



## విజ్ఞత

అదొక పట్టణానికి ఆనుకుని ఉన్న ప్రాంతం. దట్టమైన జీడి మామిడి తోటలను ఇళ్ల స్థలాల కోసం నరికేశారు. ఆ చెట్ల చుట్టూ నివసించే జంతువులు, చెట్టుమీద పక్షులు అన్నీ ఆవాసాన్ని కోల్పోయాయి.

చాలా దుఃఖం తో ఉన్నాయి. పక్షులు జంతువులు ఒకచోట చేరి సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నాయి..

సమావేశం జరిగే చోట, చిన్న చిన్న మొక్కలు ఉంటే ,కోపంగా పీకేస్తోంది ఒక కోతి ..

ఇంకొక కోతి వచ్చి అడిగింది ఎందుకు అలా చేస్తున్నావ్ అని ? పీకివేయక ఏం చేయమంటావ్ ?

ఆమనుషులు, మననివాసమైన పెద్ద చెట్లను నరికివేస్తే తప్పులేదుకానీ! నేను చిన్నమొక్కల్ని పీకివేస్తేతప్పా ? ఆవేశంతో అంది ఆ చిన్న కోతి .

తప్పు, ఎవరు చేసినా తప్పే! బుద్ధిలేని ఆ మనుషులు పర్యావరణాన్ని పాడుచేసి, స్వార్థంతో అడవులు నరికి, మన ఆవాసాలు సొంతం చేసుకుంటున్నారు. మనము వాళ్ళలాచేస్తామా ?

మన ఆవాసాలు పాడు చేయడమే కాదు ,మనకు ఆహారం కూడా లేకుండా చేస్తున్నారు పాడు మనుషులు !ఇప్పుడు మనం ఎక్కడికి పోవాలి ?ఏం చేయాలి బాధగా అంది ముసలి కోతి ..

పోనీ దగ్గర్లో ఉన్న కొండల్లోకి పోదామంటే , ఆ కొండలు కూడా తవ్వేస్తున్నారు అంది ఒక తోడేలు

వీళ్ళు చేసిన పనికి మన నివాసం పోవడమే కాదు, తాగడానికి నీరు కూడా దొరకడం లేదు. తినడానికి తిండి దొరకడం లేదు . ఏం మనుషులు? అసహ్యం వేస్తుంది. జాలి, దయ లేదు వీళ్ల కు అంది దున్నపోతు.

నిజమే చెప్పారు. వాళ్లకు జాలి దయ లేదు. తెల్లారిందా! మనల్ని వేటాడటం మొదలుపెడతారు. వాళ్లకి ఆహారంగా తీసుకుంటారు.

తెల్లవారే లోపు మనం ఎక్కడికైనా పోవాలి అంది గాడిద ..

ఈ రాత్రికి రాత్రి, ఎంత దూరం ప్రయాణం చేయ ఏంగలం? కంగారుగా అంది ఒక్క జింక.

అంతవరకు మౌనంగా ఉన్న గ్రద్దలు కలగజేసుకొని, మాది కూడా అదే సమస్య కదా!

ఇప్పుడు స్మశానాలు కూడా లేవు. పక్షులకు ఆహారం పెట్టే వాళ్ళులేరు . ఎంగిలి చేత్తో కాకిని కొట్టే వాళ్ళు కూడా లేరు. పూర్వం తినడానికి గింజలు జల్లేవారు . వరి కంకులు చూరుకు కట్టి, పిచ్చుకలను స్వాగతించే వారు. ఇప్పుడు



# పెద్ద కథ

ఎక్కడలేని ఆహారం ,ఎక్కడ లేని చెట్లు, మనుషులకే చాలడం లేదు. మన కేం పెడతారు ?

మమ్మల్ని తరిమి తరిమి కొడుతున్నారు.

నాకు తెలిసి, ఈ కొండకు అవతల పెద్ద ,ఇంకా కొంత దూరంలో,ఒక చిన్న అడవి ఉంది. మనం అందరం చాలా తొందరగా ప్రయాణం చేస్తే, తెల్లవారే సమయానికి అక్కడికి చేరుకోగలం నడవ లేకపోయినా! ఆ మనుషుల కంట పడితే, చంపుకు తినేస్తారు అంది .

గద్ద రాజు మనకు దారి చూపుతూ ఉంటాడు .మనం అందరం వెళ్ళిపోదాం అంది ముసలి ఎలుగుబంటి .

నువ్వే ముసలి దానివి అయిపోయావు. దొరికావంటే జంతు ప్రదర్శనశాలకు అప్పజెప్తారు కోతి కిచ కిచ నవ్వింది. వయసులో ఉన్నాన ని మిడిసి పడకు. అందరితో మానేసి, పక్క తోవలు పట్టావంటే, నిన్నే ముందు ఎవరైనా ఎత్తుకుపోతారు. నన్నయితే జంతు ప్రదర్శనశాలలో అమ్మతారు. గానీ!నిన్నెనట్లయితే చావగొట్టి చెవులు మూసి ఏ ప్రయోగాలు చేయడానికో పట్టుకు పోగలరు. కోపంగా అంది ఎలుగుబంటి.

అదేదో బుద్ధి లేక అంటే !నువ్వు కూడా ఏంటి? పెద్ద దాని వయుండి .మనలో మనకి సఖ్యత లేక దెబ్బలాడుకుంటూ ఉంటేఎలా?, ఇప్పటికే మన జాతులు అంతరించిపోయాయి . ఇకపైన ఉన్న కొద్దిమందిమీ ,ఒక్క మాట మీద నిలబడి ప్రయాణం చేయాలి తప్ప ,మనలో మనం కలహించుకుని విడిపోతే, ఆ మనుషులు ఉచ్చు బిగించి, మనలను ఉసురు తీస్తారు. ఐకమత్యమే మహాబలం అన్న విషయం అనుక్షణం గుర్తుంచుకోవాలి. అంది ముసలి కోతి .

నీవన్నది నిజమే! అలాగే చేద్దాం. ఇప్పటికే రాత్రి అయిపోయింది. ఇప్పటి కిప్పుడు, కొండలు అవతలకి చేరాలి . గొడవల కారణంగా మనం విడివిడిగా వెడితే, దాడి చేస్తే దొరికిపోతాం. అందరం గుంపుగా వెళితే ,

మనమే తిరిగి దాడి చేసి ,మనకు హాని తలపెట్టిన వారిని చీల్చి చెండాడవచ్చు,.ఏమంటారు అంది ముసలి జంబుకం. సరే ,సరే! అన్నాయి జంతువులన్నీ.

ఆవాసం లేకుండా మనల్ని ఎంత బాధ పెట్టిన ఈ మనుషులు ఇంతకింత దుఃఖాన్ని అనుభవించాలి శాపం పెట్టింది కొండముచ్చు..

వదిలేయి శాపాలు పెట్టకు ఎవరు చేసుకున్న కర్మానికి వాళ్లే ఫలితం అనుభవిస్తారు. ★నారు పోసిన వాడు నీరు పోయక పోతాడా? ★పదండి. నడవలేని నాలాంటి వాళ్ళు దొరికిపోతేఅడవిఅధికారులకు దొరికితే. ఏ జంతు ప్రదర్శనశాలకైనా చేరుకుంటా ము.హాయిగా బతకొచ్చు. లేదు దుర్మార్గులైన మనుషుల చేతిలో పడితే మాత్రం మనకు ప్రమాదమే.

ముచ్చట్లు చెప్పుకోవడానికి సమయం లేదు.తొందరగా నడవాలి అంది ముసలి ఎలుగుబంటి...

మామిడి తోటలన్నీ కొట్టేసి మహదానందంగా ఇంటికి వెళ్లి పోయి ,మద్యం తాగి పడుకున్న, అక్కడ ఫ్యాక్టరీ కడదామనుకున్నా యజమానికి ,అకస్మాత్తుగా గుండెల్లో నొప్పి వచ్చి ఆసుపత్రికి తీసుకెళ్లే లోపున చచ్చిపోయాడు. జీవుల శాపం తగిలి నరకానికి వెళ్ళిపోయాడు..

అతని ఇంట్లో తరతరాల నుండి పనిచేస్తూ ముసలి వాడి వై పోయావు నీ పని మాకు అక్కర్లేదు. కొత్త పనివాడు పనిలోకి వస్తాడు అని పంపించిస్తే ,జాలీ దయా లేని ఈ మనిషి, ఎందరి ఉసురు పోసుకుంటున్నాడు,

..పచ్చని తోటలు కొట్టించి పాడు పొట్ట నింద డానికి అన్ని డబ్బులు సంపాదించాలా?

అక్కడ నివసించే ఎన్ని జీవరాసులు ఉసురుమని ఏడ్చాయో! .ఆ ఏడ్పు కొట్టకుండా పోతుందా?తరతరాలు బట్టి పనిచేస్తున్న నాకుకూడా ఒక దారి కూడా చూపించకుండా తరిమి కొట్టాడు..

ఇప్పుడు ఏంటి మోసుకెళ్తున్నాడు.తనతో పాటు దమ్మిడి అయినా తీసుకుపోతాడా?

ఒకపక్క కొండలు తవ్వించి క్వారీలకు తరలిస్తూ,అడవుల నరికేసి ఆ ప్లాట్లు కట్టించి, తండ్రి కొన్న పచ్చని పంట పొలాలని ఫ్యాక్టరీల కింద మార్చేసి సంపాదించి నా సమయమంతా జల్సాలు చేస్తూ ,జామ్ జామ్ అని తిరిగాడు. ఇప్పుడు తండ్రి ఢామ్ అని గుండె నొప్పితో చని పోయాడు .

ఏ మనిషి శాశ్వతంగా ఉండిపోదు

# పెద్ద కథ

గాని బ్రతికినన్నాళ్లు, ప్రకృతిలో నేను ఒక భాగమని గుర్తుపెట్టుకుని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ జీవరాసులను సంరక్షిస్తూ భావితరాలకు భద్రత కల్పించే విషయంలో శ్రద్ధ తీసుకుంటే ప్రకృతి వైపరీత్యాల నుండి తప్పించుకోవచ్చు అనుకున్నాడు తాత..

చెట్లు నరికేసిన ఖాళీ స్థలానికి కాపలాదారుగా యాతని పంపింది పాత యజమాని భార్య ...ఖరీదైన భవనాలు కట్టబోయే ఆ స్థలాన్ని, ఎవరూ ఆక్రమించు కోకుండా , ఎవరైనా వస్తే సమాచారం అందించే మొబైల్లో ఈ ప్రదేశానికి మార్చబడింది తాత మజిలీ ... ఒక రేకుల షెడ్డు .ఊరికి దూరంగా బ్రతుకు.. ఆ ఉన్న ఒక్క గది అందరికీ సరిపోదు పిల్లలు పెద్దవాళ్ళు అయ్యారు ఇక నువ్వు ఇక్కడే ఉంటూ ఉంటే మేము వచ్చి నీకు ఏం కావాలో చూస్తూ ఉంటామని ,తాత సామాన్లు ,ఒక పాత పెట్టే తెచ్చి అక్కడ పడేసి వెళ్లిపోయాడు కొడుకు .

స్వార్థపరులైన మనుషుల ప్రవర్తనకు ఎలుగెత్తి ఏడుస్తుందా ప్రకృతి అన్నట్లు ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కుండపోత వర్షం...

వర్షం విరిసిన తర్వాత తన మూట లో దొరికిన విత్తనాలను, ఒక మూలగా ఉన్న తన షెడ్డు వెనక భాగంలో నాటాడు .తాత కనీసం ఈ విత్తనాలు మొక్కలుగా మారి మహావృక్షాలై భావితరాలకు పనికొస్తే బాగుంటుంది అనుకున్నాడు.

అక్కడ ఆ రోజుకి ఒక కొండను దాటి మెల్లగా తలదాచుకుని ఆ మరుసటి రోజు అక్కడనుండి జనసంచారం లేని లోయల్లోకి వెళ్లిపోయాయి జంతువులన్నీ ..

కుంభవృష్టిగా కురిసిన వర్షానికి, ఆ అడవిలో పరుగులు తీస్తూ ఆనందించాయి..జంతువులు

మళ్లీ సమావేశమయ్యాయి జంతువులన్నీవచ్చాయి. పక్షులు కూడా.. మనకి ముందు ఆశ్రయమిచ్చిన కొండ ,వెనకాతల కాళీ ప్రదేశాల్లో మనం విత్తనాలు జల్లి వనాలు పెంచాలి .మనుషులు ఎలాగో మనల్ని వాళ్లు నివసించే ప్రదేశా ల్లో నివసించ నీయరు కనీసం వాళ్ళురారు కాబట్టీ , ఇక్కడికి చేరలేరు కాబట్టీ! .

మన నివాసం కోసం, మనమే మన వనాలను పెంచుకుందాం.

ఎవరెవరు ఏ పనులు చేస్తారు చెప్పండి అంది ముసలి బంటి . పక్షులు అన్నాయి మేము మంచి మంచి పళ్ళు తెచ్చి విత్తనాలు ఇక్కడ పడేస్తాం అన్నాయి.

జంతువులు మేము కాళ్ళతో,ముట్టెతో భూమిని తవ్వి విత్తనాలు నాటేలా చూస్తాం అన్నాయి..

వానరాలు మేము దొన్నె లతో నీరు తెచ్చి మొక్కల కు పోస్తాం అన్నాయ్..ముసలి జంబూకం నేను ఈ మొక్కలు ఎవరూ పాడు చేయకుండా కాపలా కాస్తాను అంది..

ఎలుగుబంటి ఈ వనం ఎలా పెంచాలి. అడవులను ఎలా కాపాడుకోవాలి

అన్న విషయాలు నాకు తెలిసినవన్నీ చెప్తాను అంది. ఇలా జంతువులన్నీ కలిసి చక్కని వనాలు పెంచి సేద తీరాయి... జంతువులను చూసి, వాటి కృషికి సంతోషించిన వనదేవత..

ఈ జంతువులు,పక్షులకు ఉన్న జ్ఞానం కూడా మనుషుల కు లేకుండా పోతోంది. అందుకే మలమల మాడుతున్నారు .దాహంతో విలవిలాడి విలపిస్తున్నారు . స్వయంకృతాపరాధాలతో సతమతమవుతున్నారు.

ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలర చేతిలో పెట్టుకుని, పరుగులు తీస్తున్నారు అనుకుంది..

ఇకనైనా మానవులు మేల్కొని పర్యావరణాన్ని పరిరక్షించు కోకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తీర్మానించుకున్నారు వన్యప్రాణులు.

**-దామరాజు విశాలాక్షి.**

# మెదడుకు మేత-1

## పొడుపు కథలు :

1.ఇంతింతి ఆకు విస్తరాకు రాజులు మెచ్చిన రత్నాల ఆకు

2.జోడు గుర్రాల మీద ఒకడే రాజు

## కనుక్కోండి చూడడం :

ఎన్ని మొఖాలు

ఉన్నాయో చెప్పండి ?



## కొంటె ప్రశ్నలు :

1. మనకి అర్థం కాకున్నా బద్రంగా దాచుకునేది ఏది ?

2.ఎగ్జామినర్ దిద్దని పేపర్ ఏమిటి ?



# మహా భారతం



## మహా భారతం - కర్ణుడు

### కర్ణుడు

పాండవులు, కౌరవులు అస్త్ర, శస్త్ర, శర, శరాసనాది రాజ విద్యలన్నీ మొదట్లో కృపాచార్యుడి (కృపుడు) వద్ద, తరువాత ద్రోణాచార్యుడి (ద్రోణుడు) వద్ద నేర్చుకున్నారు. ఓ రోజున రాజకుమారుల శస్త్ర విద్యల నైపుణ్య పరీక్ష ప్రదర్శన ఏర్పాటు చేశారు. తమ ప్రియమైన రాజపుత్రుల విద్యలను చూడటానికి రాజకుటుంబాల వారు, రాజ్యంలోని ఇతర ప్రజలు కుతూహలంతో ఉన్నారు. రాజ కుటుంబీకులంతా ఆశీనులై ఉన్నారు. ప్రేక్షకజనం కోలాహలంగా ఉంది. ఆయుధాల ప్రయోగంలో అర్జునుడు అసమాన ప్రతిభ కనబర్చాడు. జనాలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దీంతో దుర్యోధనుడి మొహం ద్వేషంతో నల్లబడింది.

సాయంకాలం అవుతున్న వేళ.. ప్రదర్శనశాల సింహద్వారం నుంచి ఒక గొప్ప పిడుగువంటి ధ్వని వినవచ్చింది. అందరి దృష్టి ఆ ధ్వని వైపు మరలింది. ప్రజల మధ్య నుంచి దైవ సమానుడిలా, తేజస్సు విరజిమ్ముతున్న ఓ యువకుడు బల ప్రదర్శన వేదిక వద్దకు రావడాన్ని ప్రజలు నిశ్శబ్దంగా చూస్తున్నారు. ఈ యువకుడు అందరినీ ఓ మారు కలయజూసి కృపాచార్యుడు, ద్రోణాచార్యులకు నిర్లక్ష్యంగా అభివాదం చేసి తిన్నగా అర్జునుడి వద్దకు వెళ్లాడు. వీరిద్దరూ అన్నదమ్ములైనా వారి రక్త సంబంధం తెలుసుకోలేక ఒకరి మొహం ఒకరు చూసుకున్నాడు. ఆ వచ్చిన యువకుడే కర్ణుడు.

కర్ణుడు.. అర్జునుడుతో.. “అర్జునుడా.. నీవు కనబరిచిన ఆయుధ పనితనం కంటే నేనధికంగా ప్రదర్శించగలను” సింహగర్జనతో పలికాడు. ద్రోణుడి అనుమతి తీసుకొని.. యుద్ధ ప్రియుడైన కర్ణుడు.. అర్జునుడు అంతకుముందు ప్రదర్శించిన విద్యలన్నీ అతి నిర్లక్ష్యంగా, అతి లాఘవంగా ప్రదర్శించాడు. ఇది చూసిన దుర్యోధనుడి ఉత్సాహానికి అవధుల్లేకుండా పోయింది. కర్ణుణ్ణి కౌగలించుకొని దుర్యోధనుడు ఇలా అన్నాడు. “స్వాగతం. నీవు మహాబలుడవు. మా అదృష్టం కొద్దీ నీవు దైవాదేశంతో మా వద్దకు వచ్చావు. నేనూ, ఈ కురు రాజ్యమూ నీ ఆజ్ఞలకు లోబడి ఉంటాము” అని దుర్యోధనుడు పలికాడు. దానికి కర్ణుడు ఇలా అన్నాడు. “కర్ణుణ్ణయిన నేను.. ఓ రాజా!



# మహా భారతం

నీకు విశ్వాసపాత్రుణ్ణవుతున్నాను. నేను రెండు కోరికలు కోరుతున్నాను. "ఒకటి నీ ప్రేమ. రెండోది కేవలం అర్జునుడిపై పోరాటం మాత్రమే" అన్నాడు కర్ణుడు. దుర్యోధనుడు మరలా కర్ణుణ్ణి కౌగలించుకున్నాడు. "నా ఐశ్వర్యమంతా నీవు అనుభవించవచ్చు" అని దుర్యోధనుడు అన్నాడు. దుర్యోధనుడు.. కర్ణుడి పట్ల అమిత ప్రేమను వ్యక్తం చేయగా.. అర్జునుడి హృదయం క్రోధంతో నిండింది. కౌరవ సోదరులందరి అభినందనలు అందుకుంటూ నిలబడిన కర్ణుణ్ణి ఉద్దేశించి అర్జునుడు.. "కర్ణా.. నీవు నా చేతిలో మరణిస్తావు. కోరకుండా, ఆదరించకుండా, పిలవకుండా ఇక్కడికి వచ్చి ప్రేలాపనలు చేస్తున్నావు. నీవు నరకానికి పోతావు" అని అన్నాడు. కర్ణుడు నవ్వి నిర్లక్ష్యంగా.. "ఈ ప్రదర్శన భూమి అందరికీ నిర్ణయించబడినదే. ఓ అర్జునా! ఇది నీ ఒక్కరి కోసమే కాదు. బలమే అధికారం ఇస్తుంది. న్యాయాన్యాయాలు కూడా బలంపైనే ఆధారపడి ఉన్నాయి. బలంలేని వారి ఈటెల్లాంటి మాటల వల్ల ప్రయోజనమేమిటి?. మాటలు మాని బాణాలు వదులు" అన్నాడు. ఆ విధంగా కర్ణుడు.. అర్జునుణ్ణి ప్రేరేపించాడు. దీంతో అర్జునుడు ద్రోణుడి అనుమతి తీసుకొని, తన అన్నదమ్ములను కౌగలించుకొని, కర్ణుడితో పోరాటానికి సిద్ధపడ్డాడు. ఆ వైపు కర్ణుడు కూడా కౌరవ సోదరుల వద్ద సెలవు తీసుకొని అర్జునుణ్ణి సాయుధంగా ఎదుర్కొన్నాడు. ఈ ఇద్దరి తండ్రులు కూడా తమ పుత్రులను యుద్ధానికి ప్రోత్సహించారు. మేఘగర్జనల సృష్టికర్త ఇంద్రుడు, ఎడతెగని కిరణాలుగల సూర్యుడు ఆకాశమార్గంలో కనిపించారు. కుంతి కర్ణుణ్ణి చూసింది. అతడు తన పెద్ద కుమారుడు

అని తెలిసి మూర్ఛలో మునిగిపోయింది. విదురుడు ఇది కనిపెట్టి ఓ సేవకురాలిని పంపి కుంతికి సేద తీర్చే ఏర్పాటు చేశాడు. కుంతికి ఏమి చేయాలో తోచక మౌనంగా అక్కడే ఉద్వేగంతో నిలుచుండి పోయింది.

వీరులు ఇద్దరూ పోరు ప్రారంభించే సమయంలో.. ద్వంద యుద్ధ నిపుణుడు, న్యాయ శాస్త్ర కోవిదుడు కృపాచార్యుడు.. కర్ణుడు – అర్జునుడు మధ్య జొరబడి, "ఓయీ! నీతో పోరాడటానికి సిద్ధంగా ఉన్న ఈ రాజపుత్రుడు పాండురాజుకూ, కుంతికీ జన్మించిన కుమారుడు. కురువంశం వాడు. నీ పితృ, మాతృవర్గాన్ని, ఏ వంశం వల్ల నీ పుట్టుక గొప్పది అయిందో ఆ వివరాలు చెప్పు. నీ వంశ క్రమాన్ని తెలుసుకొన్న తరువాతే అర్జునుడు నీతో పోరాడతాడు. పెద్ద వంశపు రాకుమారులు వంశాన్వయంలేని ప్రతి సాహసికుడితో ద్వంద్వ యుద్ధం చేయకూడదని యుద్ధ నీతి చెపుతున్నది" అని వివరించాడు. కృపాచార్యుడి మాటలు విన్న కర్ణుడు, అధిక వర్షంతో బరువెక్కిన పద్మం మాదిరిగా ముఖం దించేశాడు. దుర్యోధనుడు కలగజేసుకొని.. "కేవలం రాజు కాదన్న అంశంపైనే కర్ణుడితో పోరాటం కాదంటే.. నేనిప్పుడే కర్ణుణ్ణి అంగరాజును చేసి కిరీట ధారణ చేస్తాను. భీష్మ, దృతరాష్ట్రుల అనుమతి పొంది శాస్త్రప్రకారం జరగవలసిన పట్టాభిషేకం జరిపి, కర్ణుడికి అంగరాజ్యాధిపత్యం ఇచ్చి, తలపై కిరీటం ఉంచి, నవరత్నాలతో పొదిగిన రాజు కూర్చుండే వంటి ఆసనం ఇచ్చాడు. ఇక కర్ణార్జునుల పోరాటం జరగబోతున్నదనగా.. కర్ణుడిని పెంచిన అతిరథుడు చేతిలో ఒక కర్ర పట్టుకొని వణుకుతూ సభలోకి వచ్చాడు. ఆ ముదుసలిని చూసిన వెంటనే.. అప్పుడే అంగరాజు అయిన కర్ణుడు శిరస్సు వంచి, చేయాల్సిన మర్యాదలన్నీ బహుభక్తిగా చేశాడు. ముదుసలి.. కర్ణుణ్ణి, "కొడుకా" అని పిలిచి అతణ్ణి తన నీరస బాహువులతో కౌగలించుకున్నాడు. ఆనందాశ్రులు రాల్చుతూ.. అప్పుడే అంగరాజుగా అభిషిక్తుడైన కర్ణుడి శిరస్సును ఆర్ద్రతగా నిమిరాడు.

ఈ దృశ్యాన్ని చూసిన భీముడు.. నవ్వి.. "ఓహో.. కర్ణుడు తుదకి ఈ రథ చోదకుడి కొడుకా. ఇతడు అర్జునుడి చేతిలో చనిపోవడానికి పాత్రుడు కాదు. ఇదే కాదు. అంగ రాజ్యాన్ని కూడా పరిపాలించడానికి వీలులేదు" అన్నాడు. ఆ విపరీత వ్యాఖ్యలు విని కర్ణుడి పెదవులు వణికాయి. కర్ణుడు నిట్టూర్పు విడిచి అస్తమిస్తున్న సూర్యుణ్ణి చూస్తూ మౌనంగా ఉండిపోయాడు. కానీ దుర్యోధనుడు తీవ్ర ఆగ్రహంతో అడ్డువచ్చాడు. "ఓయీ వృకోదరా, నీవిలా మాట్లాడటం తగదు. క్షత్రియుడికి సాహస పౌరుషాలే ప్రధాన గుణాలు. అదీగాక గొప్పగొప్ప వీరుల చరిత్ర మూలాధారం వెదకుట అర్థంలేని అంశం. గొప్పవారు సాధారణ వంశస్తులయిన ఉదాహరణలు నేను వందల కొద్దీ ఇవ్వగలను" అదీగాక, నీ పుట్టుక గురించి కూడా అడగడానికి

వీలులేని కొన్ని ప్రశ్నలు అడిగే అవకాశముంది. ఈ కర్ణుడి యుద్ధ నైపుణ్యం, శరీరాకృతి, ఇతని కవచకుండలాలు – వీటన్నింటినీ చూసి చెప్పు. కచ్చితంగా ఈ కర్ణుడి వెనక ఏదో ఒక రహస్యం ఉండివుండాలి. పులి కడుపున లేడి పుడుతుందా? నువ్వేమంటున్నావు? ఈ కర్ణుడు ఈ

# మహా భారతం

ప్రపంచాన్ని మొత్తంగానే పాలించడానికి తగినవాడుగా భావిస్తున్నాను." అని చెప్పి కర్ణుడిని తన రథంపై ఎక్కించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

సూర్యాస్తమయం అయింది. జనాలందరూ కోలాహలంగా చెదిరిపోయారు. దీపాలవెలుగులో అక్కడ ఇంకా ఉన్న కొద్దిమంది గట్టిగా చర్చించుకుంటున్నారు. కొందరు అర్జునుడిని పొగిడారు. కొందరు కర్ణుడిని, మరికొందరు దుర్యోధనుడిని ఎవరికి నచ్చిన విధంగా వారు సమర్థించారు.

తన కొడుకైన అర్జునుడికి, కర్ణుడికి గొప్ప పోరాటం తప్పదని ఊహించిన ఇంద్రుడు ఒక బ్రాహ్మణ వేషంలో వచ్చి దానకర్ణుడని పేరు తెచ్చుకున్న కర్ణుడి వద్దకు వచ్చి అతని కవచ కుండలాలను యాచిస్తాడు. ఈ విధంగా ఇంద్రుడు బ్రాహ్మణ వేషంలో రాబోతున్నాడన్న విషయాన్ని సూర్యుడు అంతకుముందే కర్ణుడికి కలలో కనిపించి హెచ్చరించాడు. ఐతే తనను అర్థించిన యాచకులకు కోరినది ఇచ్చివేసే దానగుణం కర్ణుడు ఇప్పుడు కూడా ఆ విధంగానే చేశాడు. పుట్టుకతోటే మొలిచిన కవచకుండలాలను కత్తితో వొలిచి ఇంద్రుడికి దానంగా ఇచ్చాడు.

దేవరాజు ఇంద్రుడు ఆదానాన్ని స్వీకరిస్తూ సంతోషాన్ని, ఆశ్చర్యాన్ని కూడా ఏకకాలంలో పొందాడు. కర్ణుడి వంటి దాతలింకెవ్వరూలేరని అతనిని పొగిడాడు. తనలో తాను కర్ణుడి గొప్పతనాన్ని చూసి సిగ్గుపడి ఏదైనా ఒక వరం కోరుకోమని అన్నాడు. "శత్రువును చంపగల శక్తి అనే ఆయుధం నీవద్ద ఉంది. దానిని నాకు ఇవ్వు" అని కర్ణుడు కోరాడు. దానికి ఇంద్రుడు అంగీకరిస్తూనే "ఈ ఆయుధాన్ని నీ శత్రువులలో ఒకరిమీదే ఉపయోగించగలుగుతావు. ఆ శత్రువు ఎంత బలశాలి అయినా అతడిని ఈ ఆయుధం చంపివేస్తుంది. ఆ తర్వాత ఈ ఆయుధం నీకు ఉపయోగపడదు". అని షరతు విధిస్తాడు. ఆ తర్వాత ఇంద్రుడు అక్కడి నుంచి అదృశ్యమవుతాడు.


ఆ తర్వాత కర్ణుడు పరశురాముడి వద్దకు వెళ్లి తాను బ్రాహ్మణుడినని చెప్పి అతని శిష్యుడవుతాడు. అతని వద్దనుండి బ్రహ్మాస్త్రాన్ని పొందుతాడు. దానిని ఏ విధంగా ప్రయోగించాలో ఆ మంత్రవిద్య అంతా నేర్చుకుంటాడు. ఒకనాడు పరశరాముడు కర్ణుడి ఒడిలో తలపెట్టి నిద్రిస్తూవుంటాడు. అప్పుడు ఒక కీటకం వచ్చి కర్ణుడి తోడను కొరికి వేయనారంభిస్తుంది. గాయం నుండి రక్తం ప్రవహిస్తూవుంటుంది. కర్ణుడికి విపరీతమైన బాధ కలుగుతుంది. కాని తన గురువు పరశురాముడికి నిద్రాభంగం కలగరాదని కర్ణుడు ఆ బాధనంతనూ ఓర్చుకుంటాడు. ఆ రక్తపు వెచ్చదనానికి పరశురాముడికి మెలకువవస్తుంది. అతను లేచి "ఓ ప్రియ శిష్యా, నువ్వు బ్రాహ్మణుడివి కావు. ఎటువంటి శారీరక బాధనైనా తట్టుకోగలిగేది క్షత్రియుడే. అది ఇతరులకు సాధ్యం కాదు. ఎవరు నువ్వు? నిజం చెప్పు" అని నిలదీస్తాడు. తాను బ్రాహ్మణుడనని ఆరంభంలో చెప్పినది అసత్యమని ఒప్పుకొంటూ తాను రథ చోదకుని కుమారుణ్ణని చెప్పాడు. పరుశురాముడికి కోపం ఆకాశానికి అంటింది. కర్ణుణ్ణి శపించాడు. "నీవు గురువును దగా చేశావు. నీవు నేర్చిన బ్రహ్మాస్త్రం నీకు అవసర సమయంలో దగా చేస్తుంది. నీకు అంత్యదశ ప్రాప్తించే సమయంలో ఈ మంత్రం నీకు స్మరణకు రాదు.

ఈ శాపం కారణంగా అర్జునుడితో తన చివరి పోరాట మహాతరుణంలో కర్ణుడికి అదివరకు బాగా గుర్తున్న బ్రహ్మాస్త్ర మంత్రం అప్పుడు స్మరణకు రాలేదు. కర్ణుడు.. దుర్యోధనుడికి విశ్వాసంగల స్నేహితుడు. ఇతడు చివరి వరకూ కౌరవుల పట్ల ఎంతో విశ్వాసంతో ఉన్నాడు. యుద్ధంలో భీష్ముడు, ద్రోణుడు పడిపోయిన తరువాత కర్ణుడు కౌరవ సేనకు ముఖ్య సేనాని అయ్యాడు. తరువాత రెండు రోజులు బహు పరాక్రమంతో పోరాడాడు. తుదకు కర్ణుడి రథచక్రం భూమిలో కుంగిపోయింది. ఆ చక్రాన్ని పైకి తీసి యుద్ధాన్ని నడపటానికి వీల్లేకుండా పోయింది. కర్ణుడు రథ చక్రాన్ని పైకి తీసే క్రమంలో ఉండగా అర్జునుడు అతణ్ణి చంపేశాడు. కుంతి ఎంతో విచారగ్రస్తురాలైంది. అంతకంటే విచారకరమైన సంగతి ఆ సమయంలో కర్ణుడి చరిత్రను దాచలవసి రావడమే.



(ఇంకా ఉంది )

# మెదడుకు మేత – 1

ఈ లెక్కల లెక్క తెల్చేయండి ......



# Flashcards Farm Animals

| | | |
|---|---|---|
|  rabbit |  pig |  rooster |
|  bull |  parrot |  mouse |
|  dog |  donkey |  llama |
|  chicken |  hamster |  pigeon |

# ముల్లా నసీరుద్దీన్ కథలు





## అంతా ఊహ

'హోజా! అదృష్టం అంటే ఏమిటి?' ఒకతనెవరో ముల్లా నస్రుద్దీన్ ను ప్రశ్నించాడు.

ఇలాంటి ప్రశ్నలు ముల్లాకు బాగా అలవాటే. అందుకే అతను తడుముకోకుండా 'అంతా ఊహ!' అన్నాడు.

ఆశ్చర్యం తనవంతయి, ప్రశ్న అడిగిన మనిషి 'అదెట్లా?' అన్నాడు.

హోజా సాలోచనగా అతనివేపు చూశాడు.

'చూడూ! జరుగుతున్నది, జరగబోయేది అంతా నీ ఆలోచనల్లో ఊహల్లోనే ఉంది. అంతా బాగా జరుగుతుందనుకుంటావు. అనుకున్నట్లు జరగకపోతే అది దురదృష్టం అనుకుంటావు. నా ఖర్మ బాగులేదు. ఏదీ కలిసిరాదు అనుకుంటావు. అదీ జరగదు. అప్పుడు నీవు, అవునులే నా అదృష్టం అనుకుంటావు. ఏవో కొన్ని సంగతులు జరుగుతాయనో, అసలు జరగవనో అనుకుంటావు. ఇంతకూ జరిగేదీ, జరగబోయేదీ నీ చేతుల్లో లేదని మాత్రం నీవు అనుకోవు. అంతా నీకే తెలుసనుకుంటావు. అయినా సరే భవిష్యత్తు ఏమిటో తెలియదనుకుంటావు. దాన్ని తెలుసుకోవడానికి మరెన్నో ఊహలను ఆశ్రయిస్తావు. అంతా తలకిందులవుతుంది. ఒకటీ నీవనుకున్నట్లు జరగదు. అంతా అదృష్టం అంటావు. మరి అదృష్టమంటే ఊహకాక మరేమిటి?' అన్నాడు ముల్లా!

★★★

# కథ




# మనిషి మోసం

అనగనగా ఒక అడవిలో మాట్లాడే ఆవు ఉండేది. అది ఆ అడవిలో ఇష్టారాజ్యంగా తిరుగుతూ, దొరికిన గడ్డిని మేయడంవల్ల బాగా బలిసింది. ఒకసారి ఆ ఆవుని చూసాడు మనిషి. దానిని ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలని ఆశపడ్డాడు. "నువ్వు నాతో వచ్చి నాకు పాలు ఇస్తే గడ్డి పెడతాను" అని రమ్మని అడిగాడు. దానికా మాట్లాడే ఆవు "నేనేంటి? నీతో రావడం ఏమిటి? వచ్చిన దారిన పో!" అని గుర్రుగా చూస్తూ అంది.

"ఎలాగైనా ఆ ఆవుని నా వశం చేసుకోవాలి. కావలసినన్నిపాలను పితుక్కోవాలి. ఎలా?! మార్గం ఏమిటీ?!" అని మనిషి ఆలోచించాడు. తన ఒక్కడి వల్ల అయ్యే పనికాదని, ఎవరి సాయమైనా తీసుకోవాలని నిశ్చయించుకొన్నాడు. ఈలోగా అక్కడికి ఒక మాట్లాడే కుక్క వచ్చింది. "ఏమిటాలోచిస్తున్నావు?" మాట్లాడే కుక్క అడిగింది మనిషిని పలకరిస్తూ.

"ఆఁ, ఏం లేదు, నేను అడవిలో ఒక ఆవుని చూసాను. దాని పాలు నాకు కావాలి. నీవు సాయం చేస్తే దానిని లొంగదీసుకోవచ్చు" అన్నాడు మనిషి, దానికా కుక్క "అయితే, ఒక షరతు! నీవు పాలు పితుక్కొన్నాక, దాని మాంసం నేను తినడానికి ఇవ్వాలి" అంది. 'అలాగే' అన్నాడు మనిషి.

ఈలోగా మాట్లాడే పిల్లి అటుగా వచ్చింది. "ఏమిటి విషయాలు?" అంది వారిని చూసి. మనిషి ఆవు గూర్చి చెప్పి "నీవు కూడా సాయంచేస్తే దానిని లొంగదీసుకోవచ్చు" అన్నాడు. "అలాగైతే, నీవు ఆవు వద్ద పితుక్కొన్న పాలలో సగం వాటా నాకు తాగడానికి ఇవ్వాలి" అని పిల్లి కూడా షరతు పెట్టింది. ముగ్గురూ కలిసి ఆవును పట్టే ఎత్తుగడను వేసుకొన్నారు.

ముందుగా పిలి అడవికి వెళ్ళి ఆవును చేరింది. ఆవుతో "ఓ మిత్రమా!నీవు నాతో వస్తే నీకు తగినంత గడ్డి ఉన్నచోటును చూపెడతాను. బాగా తినవచ్చు" అని ఎరచూపింది.

"ఏమిటీ! ఎప్పుడూ లేనిది, పిల్లి నాకు సహాయం చేస్తానంటుంది! ఏమైనా ప్రమాదం జరగబోతుందా?" అని ఆవు అనుమానించింది. కాని, "ఓస్! ఈ చిన్నపిల్లి నన్నేం చేయగలదులే!" అని సమాధానపడింది. "సరే! నీ మాట ప్రకారమే వస్తాను. పద" అంది ఆవు. అలా మాట్లాడే ఆవుని, మాట్లాడే పిల్లి అడవిని దాటించి, మనిషి కుటీరం వైపు తీసుకొని వచ్చింది.

అల్లంత దూరంలో ఉండగానే మనిషిని, మనిషి ప్రక్కనే ఉన్న మాట్లాడే కుక్కను ఆవు చూసింది. ఏదో కుట్ర జరగబోతుందని అర్థమైంది ఆవుకి. వెంటనే



# కథ

తప్పించుకోవడానికి ప్రయత్నించింది. వెనుదిరిగి పరుగెత్తబోయింది వెంటనే కుక్క ఆవు మీదకి ఉరికింది. ఆవు ఎటూ వెళ్ళకుండా కుక్క తన పదునైన కోరలతో, వాడియైన గోళ్ళతో రక్కుతూ అటకాయించింది. ఈలోగా జారుముడి గల తాడును విసిరాడు మనిషి, ఆవు మెడలో ఉచ్చుపడింది. దానిని ఈడ్చుకొంటూ వచ్చి కుటీరం పక్కచెట్టుకి కట్టేశాడు. అంతే! ఆవు, "వదలండీ! వదలండీ! మోసం, దగా..." అని కేకలు వేసింది. వెంటనే మనిషి ఒక దుడ్డుకర్రను తీసుకొని ఆవునడ్డి మీద, మూతి మీద బాదాడు. అంతే ఆవునోట మాటలూ ఆగిపోయాయి. "అంబా! అంబా!" అంటూ మూలుగుతూ మనిషి వశం అయిపోయింది.

మనిషి ఒక మట్టిపాత్రలో ఆవుపాలు పితికాడు. పాత్రలోని పాలను పైకెత్తి తాగసాగాడు. సగంపాలు ఇస్తానన్న మనిషి అన్నిపాలూ తాగేస్తాడేమోనని పిల్లి కంగారుపడి "అన్నా పాలూ నీవే తాగేస్తే ఎలా? నా వాటా సగం నాకు ఉంచు" అంది.

"ఏమిటీ? నీకువాటా కవాలా?! ఇదిగో వాటా!" అంటూ ఆ దుడ్డు కర్రతో పిలి మూతి మీద గట్టిగా ఒకటి బాదాడు. అంతే పిల్లి నోట మాట ఆగిపోయింది.

బాధతో "మియ్యాం... మ్యాం... మ్యావ్..." అంటూ మూలుగుతూ మూలకుపోయింది. పాపం! ఒక్క పాలచుక్క కూడా మనిషి పిల్లికి ఈయలేదు.

కొద్దిసేపటికి మనిషి పితికిన పాలు తాగడం పూర్తిచేశాడు. వెంటనే కుక్క మనిషితో "నీవు పాలు తాగడం అయింది కదా! ఇక ఆవుని నాకు వదిలేయ్, కడుపారా దాని మాంసం ఆరగిస్తాను" అని అడిగింది.

అంతే! మనిషి వేళాకోళంగా నవ్వుతూ "ఎంత ఆశే నీకు! నేను ఈ ఆవు పాలు ప్రతి రోజూ పితుక్కొని తాగనూ?! ఈ ఒక్కరోజే పితుక్కొని వదిలేసేంత మూర్ఖుడినా నేను?! నేను చెప్పినట్లు కాపలా కాస్తే, ఆవు కాస్త ముసలైపోయాక నీకు పడేస్తాలే! అప్పుడు నీవు తీరిగ్గా ఆరగించుదువుగాని!" అని కుక్కని వెటకారం చేశాడు.

"అలా కుదరదు! మనం అనుకున్న షరతు ప్రకారం, ఇప్పుడే దాని మాంసం నాకు కావాలి!" గట్టిగా కేకలు వేసింది కుక్క

"షరతులూ లేదూ, గిరతూ లేదు!" అని దుడ్డుకర్రతో కుక్క మూతి వాయగొట్టాడు మనిషి, అంతే మాట్లాడే కుక్క మాట కూడా పడిపోయింది. "భౌ... భౌ" అంటూ రోదించింది.


అలా అప్పటి నుండి మూగబోయిన ఆవు "అంబా–అంబా" అంటూ మనిషికి బానిసైపోయింది. అటు పిల్లి మాట కూడా పడిపోయి "మ్యావ్ మ్యావ్" అంటూ మనిషి దాచిన పాలకోసం వెతుకుతూ ఉంటుంది.

ఇక, కుక్కకు మాటపోయి "భౌ... భౌ.." అంటూ మనిషి మన్ననపొందితే ఆవు మాంసం పెడతాడేమోనన్న ఆశతో మనిషిని విశ్వసిస్తూ మనిషి చుట్టూ తిరగడం అలవాటైపోయింది.

★★★

# మెదడుకు మేత – 2







# గాలి గుడ్డు

అనగనగా ఒక అడవి. ఆ అడవిలో ఒక కుందేలు. ఆ కుందేలు భలే తుంటరి. దానికి కాలు ఒకచోట నిలిచేది కాదు. అడవంతా పొద్దస్తమానం తిరుగుతుండేది. కనపడిన వాళ్ళనంతా పలకరించేది. చిన్నా పెద్దా లేకుండా అందర్నీ ఏదో ఒకటి అడుగుతుండేది. దానికదో కాలక్షేపం, ఆనందం. ఇలావుండగా దానికొకరోజు ఒక పెద్ద బంతి కన్పించింది. ఆ బంతి రంగురంగులబంతి. ముచ్చటైనబంతి. అడవిలోకి బంతి ఎలా వచ్చిందంటారా. ఎలాగో వచ్చింది. ఎవరో వదిలేసి పొయ్యుంటారు.

బంతిని చూడగానే కుందేలుకు ఎక్కడలేని ఆశ్చర్యం, కుతూహలం పుట్టుకొచ్చాయి. పాపం కుందేలు ఎప్పుడూ బంతిని చూడలేదాయె. అందువల్ల అది ఆ బంతిని గుడ్డు అనుకొంది. ఇది దేని గుడ్డబ్బా అని ఆలోచించడం ప్రారంభించింది.

ఇంత పెద్ద గుడ్డు పులిదా? సింహానిదా? ఒంటెదా? ఏనుగుదా? అని మన తిక్క కుందేలు తర్జనభర్జన పడింది. ఎంత తర్జనభర్జన పడితేఏం లాభం? దానికి సమాధానం చిక్కలేదు.

కుందేలు ఒక ఉడతను పిలిచింది. బంతిని చూపించింది. “ఉడతా ఉడతా ఈ గుడ్డు చూడు. ఎంత బావుందో. ఎంత పెద్దదో ఇది పులిగుడ్డా?” అని అడిగింది.

ఉడత అంతా తెలిసినట్టు ‘ఓరి మొహమా! పులి ఎక్కడైనా అరుబయట గుడ్డు పెడుతుందా? గుహలో తప్ప, అదీ మారుమూల గుహలో తప్ప. ఇది పులిగుడ్డు కానేకాదు” అని తేల్చిచెప్పింది.

నిజమే గదా అనుకొంది కుందేలు. ఒక తాబేలును పిల్చుకొచ్చింది. బంతిని చూపించింది. “తాబేలూ! తాబేలూ! నువ్వు చాలా పెద్దదానివి, తెలివిగల దానివి. ఈ గుడ్డు ఒంటెగుడ్డా?” అని అడిగింది కుందేలు. పులిగుడ్డు కాకుంటే ఒంటెగుడ్డయినా అయివుండొచ్చుగదా అనిదాని అనుమానం.

తాబేలు మాత్రం చిన్నదా? తెలీదంటే పరువు తక్కువగదా!

# కథ

“కుందేలా! నీకు కొంచెం కూడా తలకాయలేదోయ్. ఒంటె గుడ్డు ఎక్కడైనా ఇంత గుండ్రంగా వుంటుందా? కొంచెం కోలగా దోసకాయ లాగా ఉంటుంది. ఇది ఒంటె గుడ్డు కానేకాదు” అంది తాబేలు.

అవును కాబోలు అనుకొంది కుందేలు. మరి ఇది దేని గుడ్డు? సింహం గుడ్డా? అయితే అయి వుండొచ్చు. ఈసారి ఒక కోతిని పిల్చింది.

“కోతి బావా! కోతి బావా! మనుషుల తర్వాత అన్నీ తెలిసిన వాడిని నువ్వే నువ్వు తిరగనిచోటు లేదు. చూడని చోటు లేదు. ఈ గుడ్డు చూడు ఇది సింహం గుడ్డా” అని అడిగింది.

కోతి మహా చమత్కారి. దానికి డాబులెక్కువ. మాటలు మరీ ఎక్కువ. కుందేలంటే దానికి తెలివితక్కువ దద్దమ్మ కింద లెక్క

“ఓస్ ఆ మాత్రం తెలీదా? పరుగులు తప్ప నీకు పిసరంత తెలివుంటే ఆ మాత్రం ఆలోచించలేకపోయేవాడివా? సింహం గుడ్డుకెక్కడైనా రంగులుంటాయా? ఉండనే వుండవు. తెల్లగా చందమామలాగా తళతళా మెరుస్తుంటుందమ్మా సింహం గుడ్డు” అనింది కోతి.

పాపం కుందేలు నిజమే గదా అనుకొంది. ‘ఈ గుడ్డు పులిది కాదు. ఒంటెది కాదు. సింహానిదీ కాదు. మరింత పెద్ద గుడ్డు ఎవరిదై వుంటుంది? ఆఁ ఏనుగుదే అయి వుంటుంది. అయినా అడిగి తెలుసుకోవాలి’ అనుకొంది. ఈసారి ఒక కప్పును పిలిచింది.

“కప్ప బావా కప్ప బావా! నువ్వు నాకో సంగతి తేల్చి చెప్పాలి. ఇదిగో చూడు. ఈ గుడ్డుదేని గుడ్డు? ‘ఏనుగు గుడ్డా’ అని అడిగింది. కప్ప మాత్రం తక్కువ తిందా? దాని బడాయి దానిది.

గుడ్డును అది ఎగాదిగా చూచింది. దగ్గరకెళ్ళి చుట్టూ పరీక్షించింది. ఇంతలో కొంచెం గాలి వీచింది. దాంతో గుడ్డు ఇటూ అటూ కదిలింది. కప్ప ఎగిరి గంతేసింది.

“ఓసీ తెలివితక్కువ కుందేలూ! ఈ గుడ్డును చూడు, ఇంత కొంచెం గాలికే తోస్తే తొంభై ఆరు చోట్ల పడుతోంది. ఇంత తేలిక గుడ్డు ఎక్కడైనా ఏనుగు పెడుతుందా? ఏనుగుది బరువైన గుడ్డు. ఎంత బరువు వుంటుందో చెప్పలేను. ఇది ఏనుగు గుడ్డు కానేకాదు” అని తెగేసి చెప్పింది.

కుందేలుకు ఏమీ పాలుపోలేదు. అట్లని దాని కుతూహలం చల్లారిపోనూ లేదు. పులిగుడ్డు కాదు. పులి గుహలో తప్ప గుడ్డు పెట్టదు. సింహం గుడ్డుకాదు. దానికి రంగులుండవు. ఒంటె గుడ్డు కాదు. అది కోలగా వుంటుంది. ఏనుగు గుడ్డూ కాదు. అది చాలా బరువుగా ఉంటుంది. మరి దేని గుడ్డయినట్టు? ఎంత తల బాదుకొన్నా దానికర్థం కాలేదు. అయినా అది వదిలిపెట్టలేదు.

ఈసారి ఒక కొంగను పిలిచింది. గుడ్డును చూపించింది. అప్పటికే మన ఉడత, తాబేలు, కోతి, కప్ప అక్కడ చేరి వున్నాము. బంతి చుట్టూ కూచుని అదేపనిగా దాన్ని చూస్తున్నాము. కొంగ రెక్కలు విదుల్చుకొంటూ వచ్చింది.

“కొంగబావా! కొంగబావా! ఇదేమో పులిగుడ్డు కాదట. సింహం గుడ్డూ కాదట. పోనీ ఒంటెదా అంటే అదీ కాదట. ఏనుగుది అసలే కాదట. నువ్వు దేశదేశాలు తిరిగేదానివి. ఎన్నెన్నో చూచినదానివి. ఇది దేని గుడ్డు” అని అడిగింది కుందేలు.

కొంగ తెలివి కొంగది. ‘ఉండు పరీక్షించి చూస్తా’ అని అది బంతి దగ్గరకు వెళ్ళింది. దాన్ని నాలుగువైపులా చూచింది. ఉడత, తాబేలు, కోతి, కప్ప ఊపిరి బిగపట్టుకొని చూస్తున్నాయి. కొంగ తన పొడవాటి ముక్కుతో బంతిని పొడిచి చూచింది.

ఇంకేముంది? బంతిలోంచి ‘బుస్’ మంటూ గాలి బయటికి తన్నుకొచ్చింది.

కొంగ ఎగిరి గంతేసింది. “చూచారా తెలివితక్కువ దద్దమ్మల్లారా! దీన్ని పట్టుకొని పులిగుడ్డని, సింహం గుడ్డని, ఒంటెగుడ్డని, ఏనుగు గుడ్డనీ కిందా మీదా పడతారా! చూడండి. గాలి ఎలావస్తోందో ఇది గాలిగుడ్డు గాలిగుడ్డు’ అని కొంగ రెక్కలు కొడుతూ ఎగరసాగింది.

కుందేలుకు ఆనందం పట్టలేదు. ఆవును గాలిగుడ్డు, గాలిగుడ్డు అని గంతులేసింది. “అవునవును గాలిగుడ్డే గాలిగుడ్డే” అని ఉడతా, తాబేలు, కోతీ, కప్పా కూడా గెంతసాగాయి.

★★★

సుమబాల
పిల్లల మాస పత్రిక





# మార్పు

పూర్వం బొప్పడాంఅగ్రహారం  పరిసర ప్రాంతంలో దట్టమైన అడవులుండేవి. ఆ అడవుల్లో ఎన్నో జంతువులు మరెన్నో పక్షులు జీవిస్తూ ఉండేవి. ఆ జంతువుల్లో చంటి అను పేరు గల కోతి ఒకటి ఉండేది. చంటి చాలా మంచిది. మంచి మనసు కలది. ఇతరులకు సహాయం చేసేది. పరుల మంచి చెడుల్లో, కష్ట సుఖాల్లో పాలు పెంచుకునేది. చంటి తో స్నేహం చేసిన జంతువుల్లో మంచి లక్షణాలు పెరుగు తుండేవి. ఇన్ని మంచి లక్షణాలున్న చంటిలో ఆత్మ నూన్యత భావం ఉండేది. తను ఇతర జంతుల కంటే తక్కువని,తనలో ఏదో లోపం ఉందని భావించేది. లోలోపల భయ పడుతుంది.

చంటి ఆత్మ నూన్యత ను మిగిలిన జంతువులు పసికట్టి ఎన్నో మంచి విషయాలు చెప్పాయి. చంటిలో ఉన్న గొప్ప విషయాలు తరచూ గుర్తు చేసేవి. చంటి కొమ్మ మీద నుండి కొమ్మ మీదకు అలవోకగా దూకగలదని, ఇతరులకు చెడు తలపెట్టక ఎల్లప్పుడూ మంచే చేసే మంచి మనసు ఇతరులకు ఉండదని మిగిలిన జాతువులు చెప్పాయి. చంటి తన ఆహారం తానే సంపాదించు కుంటుందని, తన పిల్లలను చక్కగా సాకు తుందని చెప్పాయి. చంటి కీ మానవులంతా కోతి నుండి పుట్టామని గొప్పగా చెప్పుకుంటారు. ఈ అదృష్టం మన అడవిలో మిగిలిన జీవులకు లేదని గుర్తు చేశాయి. మానవులు కోతితో రక రకాల విన్యాసాలు చేయించి నవ్వు కొని దైనందిన జీవితంలో మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటారని చెప్పాయి. ఆ మాటకొస్తే అడవిల్లో మమ్మలిని కూడా చంటి హాయిగా నవ్వించగలవని చెప్పాయి. కొంత మందిమానవులకు నీ కోతి విన్యాసాలాతోనే బతుకు తెరువు పొందుతారని చెప్పాయి. మన అడవిలో నీ లాగ చెట్టు నుండి చెట్టుకు దూకుతూ వ్యాయామం చేసి ఆరోగ్యం కాపాడుకునే జంతువులు లేవని చెప్పాయి. ఈ హితబోధ చంటికీ ఎన్నో సార్లు చేశాయి. చంటి మిగిలిన జంతువులు మంచి మాటలు విని ఆత్మ విశ్వాసం  పొందేది. జంతువులు చెప్పిన మంచి మాటలు, ఆ ఆత్మ విశ్వాసం ఒక రోజే పని చేసేది. తరువాత రోజు షరా మామూలే.ఇలా ఎన్నో సార్లు జరిగింది.

ఒక సారి చంటి కొన్ని రోజులు పాటు తీవ్ర ఆత్మ



# కథ

నూన్యతకు లోనైంది. తినడం మానేసింది. అందరితో కలివిడిగా వు ఉండడం మానేసిసింది. మానసిక ఆరోగ్యం పాడైంది. మనిషి చిక్కి శల్యమైంది. అడవిలోని తోటి జంతువులు చంటిని మృగ రాజు సింహం దగ్గరకు తీసుకెళ్లాయి. చంటిని వెంట బెట్టుకొచ్చిన జంతువులతో విషయం ఏమిటంది. చంటి నేస్తాలైన తోటి జంతువులు చంటి ఆత్మ నూన్యతను గురుంచి చెప్పాయి. చంటికి ఉన్న గొప్పతనం గురుంచి కూడా చెప్పాయి. ఒక్క మాటలో జంతువులన్నీ "అన్నీ ఉన్నా అల్లుడి నోటిలో శని "అని తెల్చేశాయి. అన్నీ విన్న సింహం తరువాత రోజు సాయంకాలం చంటిని తీసుకుని రమ్మంది.

జంతువులన్నీ సరేనంటూ ఇళ్లకు బయలుదేరాయి.

తరువాత రోజు తన దగ్గరకు వచ్చిన జంతువులను సింహం తిన్నగా నెమలి ఉన్న చోటికి తీసుకువెళ్ళింది. వీరు వెళ్లే సమయానికి నెమలి ఒళ్ళు మరచి పురి విప్పి నాట్యం చేస్తోంది తన్మయత్వంతో. సింహం చెప్పింది. నెమలికి అందంచందాలున్నాయి. మంచి నీలం రంగు ఉంది.కాళ్ళున్నాయి. కళ్ళున్నాయి. మేడ దగ్గర అందమైన నల్లని రంగుంది. భయంకరమైన విషసర్పాలను చంపగలదు. రెక్కలున్నాయి. కానీ........ నీలా  ఎగురలేదు. ఇన్ని మంచి గుణాలు ఇచ్చిన దేవుడు నెమలికి ఒక లోపం.... ఎగురలేకపోవడమనే లోపం పెట్టాడు. దేవుడు అందరికీ అన్నీ ఇవ్వడు. ఉన్న దానితోనే సరి పెట్టుకోవాలి. తృప్తి గా జీవించాలి. తన్మయత్వంతో బతుకు నడపాలి. దేవుడిచ్చిన వరం లాంటి జీవితాన్ని లేని పోనీ భయాలు, అపోహలతో సమయం వృధా చేసుకోకూడదు. జీవితం కాలం చాలా చిన్నది. జీవితాన్ని జీవించాలి. తప్పు గడపకూడదు. రోజులు దొర్లించరాదు. సింహం చెప్పిన మాటలు కోతి కీ వెయ్యి ఏనుగుల బలాన్నిచ్చాయి. కోతి వ్యవహారా శైలిలో స్పష్ట మైన మార్పొచ్చింది. కోతిలో ఆత్మ నూన్యత పోయి ఆత్మ విశ్వాసం వచ్చింది. కోతి సంతోషంగా జీవించడం నేర్చుకుంది. కోతిలోనిశాశ్వతమార్పుకు  అడవిలోని జంతివులన్నీ ఆనందించాయి.

**.... రాళ్లబండి సంగం నాయుడు..**

# సైన్స్ కథలు ..





## మేరీ క్యూరీ

శ్ క్యూరీ నోబెల్ బహుమతిని గెలుచుకున్న మొదటి మహిళ , రెండుసార్లు నోబెల్ బహుమతిని గెలుచుకున్న మొదటి వ్యక్తి మరియు రెండు వేర్వేరు శాస్త్రీయ రంగాలలో నోబెల్ బహుమతిని గెలుచుకున్న ఏకైక వ్యక్తి. ఆమె మరియు పియరీ నోబెల్ బహుమతిని గెలుచుకున్న మొదటి వివాహిత జంట , ఐదు నోబెల్ బహుమతుల క్యూరీ కుటుంబ వారసత్వాన్ని ప్రారంభించారు. ఆమె 1906లో, పారిస్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా మారిన మొదటి మహిళ .

క్యూరీ రష్యన్ సామ్రాజ్యంలోని వార్సాలో జన్మించారు, అక్కడ ఆమె రహస్య ఫ్లయింగ్ యూనివర్సిటీలో చదువుకుని తన ఆచరణాత్మక శాస్త్రీయ శిక్షణను ప్రారంభించారు. 1891లో, క్యూరీ తన అక్క బ్రోనిస్లావాను అనుసరించి పారిస్‌లో చదువుకోవడానికి వెళ్లారు, అక్కడ ఆమె తన ఉన్నత డిగ్రీలను సంపాదించి, తన తదుపరి శాస్త్రీయ పరిశోధనలను నిర్వహించారు. 1895లో, క్యూరీ పియర్‌ను వివాహం చేసుకున్నారు, అతనితో కలిసి ఆమె రేడియోధార్మికతపై మార్గదర్శక పరిశోధనను నిర్వహించారు——ఈ పదాన్ని ఆమెనే సృష్టించారు. 1906లో, అతను పారిస్ వీధి ప్రమాదంలో మరణించాడు.

క్యూరీ మార్గదర్శకత్వంలో, రేడియోధార్మిక ఐసోటోపులను ఉపయోగించి కణితుల చికిత్సపై ప్రపంచంలోనే మొట్టమొదటి అధ్యయనాలు జరిగాయి . ఆమె 1920లో పారిస్‌లో క్యూరీ ఇన్‌స్టిట్యూట్‌ను , 1932లో వార్సాలో క్యూరీ ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించారు ; ఈ రెండూ ప్రధాన వైద్య పరిశోధనా కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో, ఆమె క్షేత్రస్థాయి ఆసుపత్రులకు ఎక్స్-రే సేవలను అందించడానికి మొబైల్ రేడియోగ్రఫీ యూనిట్లను అభివృద్ధి చేశారు .

ఫ్రెంచ్ పౌరురాలు అయినప్పటికీ, రెండు ఇంటిపేర్లను ఉపయోగించిన క్యూరీ, తన పోలిష్ గుర్తింపు భావనను ఎన్నడూ కోల్పోలేదు. ఆమె తన కుమార్తెలకు పోలిష్ భాషను నేర్పింది మరియు వారిని పోలాండ్ పర్యటనలకు తీసుకువెళ్ళింది. ఆమె మరియు పియర్ కనుగొన్న మొదటి రసాయన మూలకానికి , ఆమె తన స్వదేశం పేరు మీదగా పోలోనియం అని పేరు పెట్టింది.

క్యూరీ 1934లో, 66 సంవత్సరాల వయస్సులో, ఫ్రాన్స్‌లోని హాట్-సావోయ్‌లోని పాస్సీలోని శాన్సెల్లెమోజ్ సానిటోరియంలో మరణించారు . ఆమె శాస్త్రీయ పరిశోధనలో భాగంగా మరియు మొదటి



ప్రపంచ యుద్ధ సమయంలో ఫీల్డ్ ఆసుపత్రులలో ఆమె రేడియాలజికల్ పనిలో భాగంగా రేడియేషన్‌కు గురికావడం వల్ల అప్లాస్టిక్ అనీమియాతో మరణించి ఉండవచ్చు. ఆమె నోబెల్ బహుమతులతో పాటు, అనేక ఇతర గౌరవాలు మరియు నివాళులు అందుకున్నారు; 1995లో, పారిస్ పాంథియోన్‌లో తన సొంత యోగ్యతల మీద ఖననం చేయబడిన మొదటి మహిళగా ఆమె నిలిచారు , మరియు అంతర్జాతీయ రసాయన శాస్త్ర సంవత్సరంలో పోలాండ్ 2011ని మేరీ క్యూరీ సంవత్సరంగా ప్రకటించింది . క్యూరీ అనేక జీవిత చరిత్రలకు వస్తువుగా ఉన్నారు, ఆమె కుమార్తె ఈవ్ రాసిన మేడమ్ క్యూరీతో సహా. క్యూరియం అనే సింథటిక్ మూలకానికి ఆమె గౌరవార్థం పేరు పెట్టారు.

★★★★

## బాల గేయం

సుమబాల
పిల్లల మాస పత్రిక



ఆచార్య ఇరపని మాధవి

# కొంగ – ఎండ్రి కథ

బదరికావనంలో సారోదం అనే చెరువుంది. ఆ చెరువు దగ్గరకు ఒక ముసలి కొంగ వచ్చి కనులు మూసుకొని, ఆహారం మాని, భయంకరమైన తపస్సు చేసేదానిలా ఒంటికాలితో నిలబడేది. ఒక ఎండ్రి ఆ కొంగను చూసి భయపడి దాని సమీపానికి వెళ్లి " ఓ కొంగలలో ఉత్తముడా! నీవు నిరంతరం ఇలా తపస్సు చేస్తూ కృశిస్తున్నావు. నీ చుట్టూ తిరిగే చేపలను సైతం చూడటం లేదు. ఏదో గొప్ప ప్రయోజనం ఆశించి ఈ వ్రతాన్ని ఆచరిస్తున్నావు కాబోలు. నీ నడవడి విచిత్రంగా ఉంది. నీ గురించి చెప్పి నాకు ఆనందం కలిగించు" అన్నది. అది విని " ఓ ఎండ్రులలో శ్రేష్ఠుడా! నీవు బుద్ధిమంతుడివి. ఆకారాన్ని చూసి భావాన్ని గ్రహించగల సమర్థుడివి.

ఇతరులతో సంబంధం లేకుండా మౌనంగా ఉండే నాలాంటి వారికి కూడా నీ వాక్చాతుర్యం ఆనందం కలిగిస్తుంది. నేను పుట్టిన దగ్గర నుంచి నా ఆకలి కారణంగా లెక్కలేనన్ని జీవులు మరణించాయి. నేను పుట్టిన జాతి సహజ లక్షణమైన హింస ద్వారానే నేను శరీరపోషణ చేసుకునేవాడిని. ఒకరోజు గంగానది ఒడ్డున మర్రిచెట్టు కొమ్మ మీద నేను కూర్చొని ఉండగా ఆ చెట్టు కింద ఒక యోగి తన శిష్యులకు అనేక ధర్మాలు ఉపదేశిస్తూ మోక్షాన్ని కోరుకునే వారు తప్పక ఆచరించవలసిన ధర్మాలు వినండి. అన్ని దోషాలకు కారణమైన లోభం విడిచిపెట్టాలి. సకల ప్రాణుల పట్ల దయ కలిగి ఉండాలి. అలోభం, భూతదయ లేనివారికి అన్ని ధర్మాలు ఆచరించినా అవన్నీ వ్యర్థమవుతాయి. ఈ జీవితం క్షణంలో నశించేది కాబట్టి మోసపోకుండా పురుషుడు ఉత్తమ ధర్మాలను ఆచరించాలి" అని చెప్పగా విన్నాను. ఏ పుణ్యం కారణంగానో అప్పటి నుంచి ఆ యోగి చెప్పిన మాటలు మనసులో నిలిచి ఉండి కలలో కూడా మరపుకు రావు. అప్పటి నుండి పురుషార్థంలో మనసు నిలిపి హింసను అసహ్యించుకొని నీరు, నాచుతోనే జీవనం సాగిస్తూ మోక్షం పట్ల ఆసక్తితో మునివృత్తిలో ఉన్నాను" అని కొంగ చెప్పింది. అక్కడ తిరుగుతున్న చేపలు ఈ మాటలన్నీ విని " ఈ



# నీతి చంద్రిక కథలు

మహానుభావుడు నివురు కప్పిన నిప్పు లాగా ఉన్నాడు. ఇతడు సామాన్యమైన కొంగ కాదు" అనుకొని ఆ కొంగ దగ్గరకు వెళ్లి " ఓ మహానుభావా! మాపై నీ దయాదృష్టి ప్రసరింపజేయి. నిష్కల్మషమైన బుద్ధితో నీ సేవ కోరి వచ్చాము" అన్నాయి. వారి ప్రార్థన అంగీకరించి కొంగ వాటితో స్నేహంగా ఉండటం మొదలుపెట్టింది.

అలా ఉండగా ఒకరోజు ఆ కొంగ దీనవదనంతో, నీరు నిండిన కనులతోనిట్టూర్పులు విడుస్తూ తన దగ్గరకొచ్చిన చేపలు వినేటట్లు 'కాలపురుషుని ఆజ్ఞను దాటడం ఎవరికీ సాధ్యంకాదు' అన్నది. అది చూచి ఆ చేపలు " ఓ తపోధనా! నిన్ను చాలా రోజుల నుంచి చూస్తున్నాం. ఎప్పుడూ సంతృప్తితో ఉండే నువ్వు ఈరోజు ఎందుకింత బాధపడుతున్నావు, కారణమేంటి?" అని అడిగాయి. దానికా టక్కరికొంగ కంఠస్వరం దుఃఖంతో పూడుకుపోగా " కాలం చెల్లినవాడిని. ఇంక ఊరుకోకూడదని పుత్రుడు మొదలైన బంధాలన్నీ విడిచి ముముక్షువునై జీవిస్తున్నాను. ఏ జన్మ కర్మ కారణంగానో మీతో బంధం ఏర్పడింది. మీకు ఒక కష్టం వస్తుందని నా మనసు తల్లడిల్లిపోతుంది" అంటూ బొటబొటా కన్నీరు కార్చింది. ఇంకా "ఇంతకు ముందే కొందరు జాలర్లు వచ్చి ఈ చెరువులో నీరు చూచి ఇంకా కొంచెం నీరు ఇంకిన తర్వాత వద్దామనుకొని వెళ్లారు. ఆ మాట వినగానే నా గుండెలు బద్దలయ్యాయి. అప్పటి నుంచి బాధపడుతున్నాను" అంటూ చెప్పింది. అది విని చేపలు భయపడి "మమ్మల్ని ఎలాగైనా ఈ ఆపద నుండి రక్షించు. నువ్వు బాధతో ఉన్నావు కానీ లేకపోతే నీకు తోచని ఉపాయం ఏముంటుంది, నువ్వే మాకు శరణం అన్నాయి. కొంగ కొంతసేపు ఆలోచించి " ఇక్కడకు కొంత దూరంలో నిత్యాపం అనే చెరువుంది. అక్కడకు మిమ్మల్నందరినీ ఒకేసారి తీసుకెళ్లటానికి నా శక్తి చాలదు. కాబట్టి నా శక్తి కొలది రోజూ మిమ్మల్ని తీసుకెళ్లి అక్కడ విడిచిపెడతాను" అని చెప్పగా చేపలు సరే అన్నాయి.


అలా ప్రతిరోజు కావలసినన్ని చేపలను ముక్కున కరచుకొని తీసుకుపోయి ఒక కొండబండ మీద పెట్టుకొని తింటుంది. కొన్ని రోజులకు ఆ చెరువులోని చేపలన్నీఅయిపోయాయి. అప్పుడు ఎండ్రకాయ కొంగ దగ్గరకు వచ్చి " మిత్రుడా! చేపలను రక్షించిన విధంగానే నన్నూ రక్షించు" అంది. సరేనని కొంగ ఎండ్రిని ముక్కున కరచుకొని తాను చేపలను తిన్న కొండ వైపు ఎగరటం ప్రారంభించింది. ఆ కొండను చూచి ఎండ్రి " ఇప్పుడీ కొంగ నన్ను తీసుకెళ్లేది ఈ కొండ చివరకు కాని మరో చోటికి కాదు. ఈ కొండ చివర నీళ్లెక్కడివి? ఈ కొండ మీద కాని చుట్టుపక్కల కానీ నీరే లేదని విని ఉన్నాను. ఈ కొంగ చేపలను తెచ్చి ఈ కొండ మీద పెట్టుకొని తిన్నది కాబోలు. తెలియక ఈ దుష్టుడి మాటలు నమ్మి మోసపోయాను కదా! మాయావితో బుద్ధిమంతుడు మాయావిలాగానే ప్రవర్తించాలి గాని నిజాయితీగా ప్రవర్తించకూడదు. కాబట్టి దీనిని ఏదో రకంగా మోసం చేసి తప్పించుకోవాలి, తప్పించుకొనే ఉపాయం ఆలోచించాలి" అనుకుంది. బాగా ఆలోచించి ఎండ్రి కొంగతో " ఓయి బకోత్తమా! నువ్వు నన్ను చాలా దూరం జారిపడిపోకుండా తీసుకెళ్లలేవు.

జారిపడితే నేల మీది జంతువులు నన్ను తినివేస్తాయి. అప్పుడు నువ్వనుకున్నది జరుగదు. నేనొక ఉపాయం చెబుతాను విను. నేను నీ కంఠాన్ని కౌగిలించి పట్టుకొని వస్తాను. పోవలసిన చోటు వచ్చే వరకు నేను విడిచిపెట్టను. ఇంత చెప్పటమెందుకు, నా రక్షణ భారం నీది. నీ ఇష్టం వచ్చినట్లు చేయి" అంది. దానికి కొంగ అంగీకరించి ఎండ్రి చేత కంఠం కౌగిలిపించుకొని కొండ దగ్గరకు పోయింది. కొంగ కొండ మీద కాళ్లు పెట్టే సమయంలో ఎండ్రకాయ కొంగ కంఠాన్ని కరుక్కున త్రెంచి నేల మీదకు దిగి తన ప్రాణాలు కాపాడుకొని ఇష్టమొచ్చిన దగ్గరకు వెళ్లిపోయింది. ఈ కథ ఆపద కలిగినప్పుడు ఉపాయంతో తప్పించుకోవాలని చెబుతుంది. కపట వేషధారులను ఆలోచించక నమ్మితే మోసపోవటమే కాదు ఒక్కోసారి ప్రాణాపాయం కలుగవచ్చని తెలియజేస్తుంది. మోసకారులకు ఎల్లకాలం అనుకూలంగా సాగదని చివరకు వారు అంతం కాక తప్పదని కూడా ఈ కథ

తెలియజేస్తుంది.

**-ఆచార్య ఇరపని మాధవి**






## బాల గేయం

### అ'ఆ'ల పాట

అ ఆ లు దిద్దుదాము – అమ్మమాట విందాము

ఇ ఈ లు చదువుదాము – ఈశ్వరుని కొలుద్దాము

ఉ ఊ లను దిద్దుదాము – ఉడుతలను చూద్దాము

ఎ ఏ ఐ అంటూ – అందరనూ పిలుద్దాము

ఒ ఓ ఔ అంటూ – ఓనమాలు దిద్దుదాము

అం అః అంటూ – అందరమూ ఆడుదాము

గురువుగారు చెప్పిన – పాఠాలు చదువుదాము

మామగారు చెప్పిన – మంచి పనులు చేద్దాము

తాతగారు చెప్పిన – నీతి కథలు విందాము
అందరము కలుద్దాం **ఆనందంగా ఉందాం**

# రోబో కథలు






వేసవి కాలం కావటం తో , మామిడి పళ్ళు కోసుకోవటానికి రాము రోబోతో కలసి ఒక రోజు మామిడి తోటకు వెళ్ళాడు

# రోబో కథలు




అక్కడ కొంత మంది దొంగలు మామిడి పళ్ళు కోసుకుని బస్తాలకు ఎత్తుకుని పారిపోవటం చూసారు వాళ్ళు



రాము రోబోలు ధైర్యంగా వాళ్ళతో పోరాడి మామిడి పళ్ళను కాపాడి , తోట కలిగిన రైతుకు అప్పగించారు . దానితో మామిడి తోట రైతు సంతోషించి వారికి మామిడి పళ్ళు బహుమతిగా ఇచ్చాడు

# విక్రమార్క భేతాళ కథలు






## విశ్వామిత్రుని వెంట రామ లక్ష్మణులు

పట్టువదలని విక్రమార్కుడు మరలా స్మశానం చేరుకుని చెట్టుపైన ఉన్న బేతాళుని బంధించి తనభుజంపైన చేర్చుకుని మౌనంగా నడవసాగాడు. శవాన్ని ఆవహించిఉన్నబేతాళుడు "భళా విక్రమార్క నీపట్టుదల మెచ్చదగినది. నాకు విశ్వామిత్రుని వెంట రామ లక్ష్మణుల ప్రయాణం గురించి తెలుసుకోవాలని ఉన్నది సకలకళావల్లభుడవైన నీవు నాకు తెలియజేయి తెలిసిచెప్పకపోయావో మరణిస్తావు "అన్నాడు

" బేతాళా దశరధుని తన యాగ సంరక్షణకు రామలక్ష్మణులను పంప వలసినదిగా కోరాడు విశ్వామిత్రుడు. కుల గురువు వసిష్టునితో,మంత్రులు ధృష్టి, జయంతుడు, విజయుడు,సిద్ధార్ధుడు,అర్ధసాధకుడు, అశోకుడు, మంత్రపిలుడు, సుమంతుడులతో సమావేశమై వారి అందరి అనుమతి తో విశ్వామిత్రుని వెంట రామ లక్షణులను పంపించాడు. అయోధ్యలోని సరయూనది దాటి దక్షణభాగాన ఒడ్డుకుచేరిన శ్రీరామునితో ' నాయనానాగురించి చెపుతాను తెలుసుకో...... కుశుడనే ధర్మ వ్రతుడైన తపశ్శాలి భార్య విదర్భ రాజపుత్రి. వారి నలుగురు కొడుకులలో కుశనాభుడనే వానికి భార్య ఘృతాచి అనే అప్సరస. వారికి పలువురు కుమార్తెలు.ఒక మారు వారు వాయుదేవుని కోరికను తిరస్కరించడంవలన అతని శాపానికి గురై వారు కుబ్జలయ్యారు.



# భేతాళ కథలు

ఊర్మిళ కూతురు సోమద అనే గంధర్వ కన్యకకు చూళి అనే బ్రహ్మర్షి అనుగ్రహం వలన బ్రహ్మదత్తుడనే కొడుకు లభించాడు. మహారాజయిన ఆ బ్రహ్మదత్తుడు కుశనాభుని కుమార్తెలు అందరూ కుబ్జలూ యధాప్రకారం త్రిలోక సుందరులైనారు.

తరువాత కుశనాభుడు పుత్రునికోసం యాగం చేసి గాధి అనే కొడుకును కన్నాడు. ఆ గాధి, సోమదల కుమారుడు విశ్వామిత్రుడు.

విశ్వామిత్రుని అక్క సత్యవతి ఋచీకుడనే మహామునిని పెండ్లాడింది. ఆమే తరువాత కౌశికీ నదిగా భూలోకంలో అవతరించింది. ఆ నది ఒడ్డునే నేను ఆశ్రమం నిర్మించుకుని తపస్సు చేసుకుంటూ పలు యాగాలు చేస్తుంటాను.

నాయనా ఈనీటిని స్పృశించి అచమనం చేయి నీకు 'బల ' ' అతి బల' విద్యలు, 'దండ చక్రం' 'ధర్మ చక్రం'కాల చక్రం'అనే పలుదివ్యాస్త్రాలతో పాటు,మోదకి,శిఖరి అనేదివ్య గధలను నీకు 'ఉపదేశిస్తాను.వీటివలన ఆకలి దాహం, ఏవ్యాధులు నీదరిచేరవుఅని ఉపదేశించాడు. ఈఆయుధాలు నీవు స్మరించినంత వస్తాయి. అని,అనంతరం ప్రయాణంచేసి ఓ ఆశ్రమం చేరారు.

శ్రీరామా ఇక్కడే అంగుడు అనేపేరు కలిగిన మన్మధుడు శివుని క్రోధానికి భస్మమైపోయాడు. అందుకే ఈప్రాంతాన్ని అంగదేశం అంటారు.అని ఆరాత్రి అక్కడే విశ్రమించారు.మరుదినం గంగానదిదాటి అరణ్యంలో ప్రవేశించారు. శ్రీరామ ఈఅరణ్యం ప్రాంతంలో పూర్వం'మలదము' 'కరూశము' రెండు రాజ్యాలు ఉండేవి.శాపవశాన నేడు ఇలా మారింది. కొంతదూరం ప్రయాణం చేసాక 'శ్రీరామ ఈఆశ్రమాన్ని సిద్ధాశ్రమం అంటిరు.కశ్యపమహర్షి అదితి దేవితో ఎన్నో సంవత్సరాలు ఇక్కడే తపమాచరించిన పుణ్యభూమిఇది . మనయాగం ఆరురోజులు కొనసాగుతుంది.రాక్షసులు యజ్ఞంముగిసే ఆరో రోజున వస్తారు మునులు అంతా వేదమంత్రోస్ఛరణ తప్పమరే విషయాలు మాట్లాడరు.ముందుగా నీకు 'తాటక'అనేరాక్షసి గురించి చెపుతాను విను.పూర్వం సుకేతుడు అనే గంధర్వుడు సంతానాన్నికోరి బ్రహ్మగురించి తపస్సుచేసి వేయి ఏనుగుల బలంకలిగిన అందమైన కుమార్తెను పొందాడు. ఆమే తాటక.పెళ్లిఈడు రాగానే ఆమెను సుందరుడు అనే యక్షుడు వివాహం చేసుకున్నాడు. వీరికి మారీచుడు,సుబాహుడు అనేకుమారులు జన్మించారు.అగస్త్యముని కోపానికి గురియై సుందరుడు మరణించగా తాటక ఆముని శాపాన రాక్షసిగా మారి ఈఅరణ్యంలోని యజ్ఞ యాగాలకు ఆటంకం కలిగిస్తుంది. స్త్రీని ఎలాసంహరించాలి అనిసందేహించక పూర్వం విరోచనుడు అనే రాక్షసరాజు కుమార్తె మంధర భూదేవిని మట్టుపెట్టేందుకు ప్రయత్నించగా ఇంద్రుడు ఆమెను సంహరించాడు. భృగుమహర్షి పత్ని,శుక్రాచార్యుడి తల్లిని విష్ణుమూర్తి సంహరించాడు.అని బోధించగా యజ్ఞం ముగిసేరోజున వచ్చిన తాటకను ' శబ్ధభేధి ' అనే అస్త్రంతో సంహరించి, మరో దివ్యాస్త్రంతో సుబాహుడిని చంపి,మారీచుడిని సుదూరం పడేలా ఓక దివ్యాస్త్రం ప్రయోగించాడు శ్రీరాముడు .అదిచూసిన విశ్వామిత్రుడు ఆనందంగా యజ్ఞం ముగించి రామలక్ష్మణులతో సీతా స్వయంవరానికి మిధిలానగరం బయలుదేరాడు.


జనకుడు జనకపూర్ధంలో స్వయంవరాన్ని నిర్వహిస్తాడు , సీత శివుని విల్లు అయిన పినాకను తాడు చేయగల వ్యక్తిని మాత్రమే వివాహం చేసుకుంటుంది . శివుని ధనుస్సు కూడా ఎత్తలేనిదని, సామాన్య మానవులకు తీగలాగని, స్వార్థపరులకు అది చేరుకోలేనిదని జనకానికి తెలుసు. దేవి సీత చిన్నతనంలో తన సోదరీమణులతో ఆడుకుంటూ విల్లు పెట్టిన బల్లని తెలియకుండానే ఎత్తేసింది; ఇది మిథిలాలో ఎవరూ చేయలేని పని. అయితే ఈ సంఘటనను జనకుడు గమనించాడు మరియు అతను తన కుమార్తె వలె బలమైన అల్లుడు కావాలనుకున్నందున స్వయంవరానికి నేపథ్యంగా చేయాలని నిర్ణయించుకున్నాడు.

ఈ సమయంలో, విశ్వామిత్రుడు ఈ స్వయంవరం గురించి విన్న విశ్వామిత్రుడు రాముడిని అందులో పాల్గొనమని కోరతాడు మరియు రాముడు మరియు లక్ష్మణులను జనక్‌పూర్‌లోని జనకుడి రాజభవనానికి తీసుకువెళతాడు .

రామ, లక్ష్మణులు దశరథుని కుమారులని తెలుసుకుని జనకుడు ఎంతో సంతోషిస్తాడు. మరుసటి ఉదయం, సభా మండపంమధ్యలో, రాముడు తన ఎడమ చేతితో శివుని ధనుస్సును పైకి లేపి, తీగను బిగించి, విల్లును విరిచాడు. అయితే, విష్ణువు యొక్క మరొక అవతారం,

# చూపించాల్సిన సినిమా

ఇవాల్టి రోజున ఎటువంటి సినిమాలు వస్తున్నాయో అందరికి తెలిసిందే , వాటి వాటిని చూసి పిల్లలు ఏమి నేర్చుకుంటున్నారో కూడా అందరికి తెలుసు . సినిమా చెడ్డది కాదు .మంచి సినిమా పిల్లలకు చూపిస్తే దానివల్ల ఎంతో ప్రయోజనం కుడా ఉంటుంది . అందుకే ఇక్కడ మంచి సినిమాలను పరిచయం చేస్తున్నాము .





. సిసింద్రీ 1995 లో విడుదలైన తెలుగు సినిమా. ప్రముఖ తెలుగు నటుడు అక్కినేని నాగార్జున కుమారుడు అక్కినేని అఖిల్ ఈ చిత్రంలో బాల నటుడిగా నటించాడు. శివ నాగేశ్వరరావు దర్శకత్వం వహించాడు. గ్రేట్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లో నాగార్జున అక్కినేని నిర్మించాడు.

గిరిబాబు, తనికెళ్ళ భరణి, సుధాకర్, ఆమని, శరత్ బాబు, సుభలేఖ సుధాకర్ ఇతర నటులు. ఈ చిత్రంలో టబు, పూజా బాత్రా అతిథి పాత్రల్లో కనిపించారు. రాజ్ స్వరపరిచిన సంగీతం, రాజ్ కోటి ద్వయంగా కాకుండా అతడు ఒక్కడే సంగీత దర్శకత్వం చెయ్యడం ఇదే మొదలు. ఈ చిత్రం హాలీవుడ్ చిత్రం బేబీస్ డే అవుట్ (1994) భారతీయ అనుసరణ. ఈ చిత్రాన్ని తమిళంలో చుట్టి కుజాంధాయ్ అనే పేరుతో అనువదించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతమైంది.

## చూపించాల్సిన సినిమా

ధనవంతుడైన పారిశ్రామికవేత్త శరత్ కుమార్, తన కజిన్ శివాజీ కంపెనీ నిధులను దుర్వినియోగం చేశాడని తెలుసుకుని అతన్ని ఉద్యోగం నుండి తొలగిస్తాడు. పగ తీర్చుకోవడానికి, శివాజీ జక్కన్న, అక్కన్న మరియు మదన్నల సహాయంతో అతని ఏడాది వయసున్న బిడ్డ సిసింద్రిని అపహరిస్తాడు. దీంతో శరత్ కుమార్, అతని భార్య గీత భయపడతారు. కానీ సిసింద్రి తనను అపహరించిన వారి కంటే తెలివైనవాడని తేలుతుంది.




55 పేజి తరువాయి

పరశురాముడు , శివుడి విల్లు విరిగినందున నిజంగా కోపం తెచ్చుకున్నాడు. అయితే, రాముడు కూడా విష్ణువు యొక్క అవతారమని అతను గ్రహించలేదు, కాబట్టి ఈ విషయం తెలియజేయబడిన తర్వాత, అతను కోపంగా ఉన్నందుకు క్షమాపణలు చెప్పాడు. ఆ విధంగా, రాముడు సీతను వివాహం చేసుకునేందుకు

జనకుని షరతును నెరవేరుస్తాడు. తరువాత వివాహ పంచమి నాడు , శతానంద మార్గదర్శకత్వంలో వివాహ వేడుక నిర్వహించబడుతుంది. రాముడు సీతను, భరతుడు మాండవిని, లక్ష్మణుడు ఊర్మిళను, శత్రుఘ్నుడు శ్రుతకీర్తిని పెళ్లి చేసుకుంటారు “ అన్నాడు విక్రమార్కుడు.

అతనికి మౌనభగంకావడంతో శవంతోససహ మాయమైన బేతాళుడు మరలా చెట్టుపైకిచేరాడు.

పట్టువదలని విక్రమార్కుడు బేతాళునికై మరలా వెనుతిరిగాడు.

★★★

# వండర్ కిడ్స్



పిట్ట కొంచెం... కూత ఘనం సామెతకు సరిగ్గా సరిపోతాడు ఈ బాలుడు.. ఈ రోజుల్లో పిల్లలంతా కేవలం చదువుపైనే కాక.. ఇతర విషయాల్లోనూ అద్భుతాలు చేస్తుంటారు.. వండర్ కిడ్స్ (Wonder Kids) అనిపించుకునేవారు ఎందరో ఉన్నారు. ఏమీ తెలియని వయసులోనూ సెలబ్రిటీలు (Celebrities)గా మారిపోతున్న చాలామంది చిన్నారులను చూస్తున్నాం.. అయితే ఇలా పిల్లలు (Kids) చాలామందిలో ఒక్కొక్కరిలో ఒక్కో టాలెంట్ (Talented Kids) ఉంటుంది. అతి చిన్న వయసులోనూ అద్భుతాలు చేసేస్తుంటారు. ఒకరు లెక్కల్లో తొక్క తీస్తారు. మరికొందరు పరీక్షల్లో వాట్ ఏ టాలెంట్ అనిపించేలా చేస్తారు. మరికొందరు ఆటల్లో అదరగొడతారు. ఇంకొందరైతే పాటలు, డ్యాన్సులు ఇరగదీస్తారు. ఇలా ఎవరి టాలెంట్ వారికి ఉంటుంది. అలాంటి పిల్లలను చూస్తే అబ్బా ఏం టాలెంట్ అని అనుకుండా ఉండలేం.. ఆ పిల్లలందరికీ ఇతడు చాలా భిన్నం.. ఇంత చిన్న వయసులోనే అత్యంత సహాసం చేస్తున్నాడు. ఔరా అనిపించుకుంటున్నాడు. స్కూల్ కు వెళ్లి.. పెన్ను, పుస్తకం పట్టుకోక ముందే.. గుర్రపు నాడా పట్టుకున్నాడు. కేవలం పట్టుకుని ఫోజులు ఇవ్వడమే కాదు.. ఛల్ ఛల్ అంటూ గుర్రాన్ని పరుగులు పెట్టేస్తున్నాడు. ఆ గుర్రం స్పీడ్ ను అతడు కూడా అందుకుంటూ.. స్వారీ తో సూపర్ అనిపించుకుంటున్నాడు. ఉమ్మడి విశాఖ (Visakha) నుంచి కొత్తగా ఏర్పడిన అనకాపల్లి జిల్లా (Anakapalli District) ఎస్.రాయవరం (S Rayavaram) మండలం తిమ్మాపురం (Timmapuram) గ్రామానానికి చెందిన చెవ్వేటీ నాగేంద్ర (Nagendra), సాయి తేజస్వనీ (Sai Tejswani) ల కొడుకే చెవ్వేటి జోషిత్ (Josith) ఛత్రపతి. నాగేంద్ర విద్యార్థులకు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, తదితర వాటిలోతర్ఫీదు ఇచ్చే శ్రీవేదడిఫెన్స్ అకాడమీ ఇన్స్టిట్యూట్ ను నడుపుతున్నారు. అయితే చిన్నప్పటి నుంచి జోషిత్ కు మగధీర సినిమా పెడితే తప్ప అన్నం తినేవాడుకాదు. నిద్రపోతున్నా, ఆడుకుంటున్నా, తింటున్నా.. ఎప్పుడైనాసరే మగధీర సినిమా బ్యాక్ గ్రౌండ్ లో ప్లే కావాల్సిందే.

★★★





# సంజయుడు

సంజయుడు హిందూ పురాణమైన మహాభారతంలో ఒక పాత్ర. ధృతరాష్ట్రుని కొలువులో సలహాదారు, ఆయనకు రథసారథి. కురుక్షేత్రంలో ప్రాణాలతో మిగిలినవాళ్ళలో ఇతనొకడు. ధృతరాష్ట్ర దంపతులకు సేవలు చేసాడు. చేదోడు వాదోడుగా వున్నాడు. పాండవుల అజ్ఞాత వాసం ముగిసిన సందర్భంలో ధృతరాష్ట్రుని తరుపున రాయబారిగా వెళ్ళాడు. యుద్ధము వద్దని మంచి మాటలతో ఒప్పించాలని చూసాడు.

మహాభారత యుద్ధ సమయంలో కన్నులు లేని కౌరవరాజు ధృతరాష్ట్రునికి తన దివ్యదృష్టి ద్వారా సంజయుడు వివరించి చెబుతాడు. యుద్ధంలో ఒక్కో రోజు ధృతరాష్ట్రునికి తన నూరుగురు కుమారులు భీముని చేతిలో ఎలా చనిపోయారో ఆయనకు వివరించాల్సి వస్తుంది. ఈ కష్ట సమయంలో సంజయుడే ధృతరాష్ట్రునికి సాంత్వన చేకూరుస్తాడు. సంజయుడికి ధృతరాష్ట్రుని మీద ఎంత భక్తి ఉన్నా యుద్ధంలో జరిగే భీభత్సాన్ని మాత్రం ఉన్నదున్నట్టుగా వివరించాడు. ఈ వరం వ్యాసుడు అనుగ్రహిస్తాడు.

కొడుకుల్ని కోల్పోయిన తరువాత గాంధారి ధృతరాష్ట్రుల వెంట అడవికి వెళ్ళాడు. ఆలనపాలనా చూసాడు. అయితే ఒకరోజు అడవిని కార్చిచ్చు కాల్చేస్తున్న సమయంలో గాంధారీ ధృతరాష్ట్రుని బలవంతంతో ప్రమాదం నుండి తప్పించుకొని వేరే దారిన వెళ్ళి చివరకు హిమాలయాలకు చేరుకున్నాడు.

భగవద్గీత మొత్తం కృష్ణుడు అర్జునునికి భోదిస్తున్నట్లుగా సంజయుడు ధృతరాష్ట్రునికి వివరిస్తాడు. (సంజయ ఉవాచ)

మహాభారతం లో అధర్మ పక్షంలో ఉంటూ తమ పక్షం వారు అధర్మం చేస్తున్నారని అందువల్ల వినాశనం తప్పదని తమవారికే చెప్పగలిగిన ధైర్యశాలి సంజయుడు.

రామాయణంలో విభీషణుడు కూడా రావణునికి బుద్ధి మాటలు చెప్పాడు. రావణుడు వినకపోతే అక్కడనుండి రాముని దగ్గరకు వెళ్ళిపోయాడు. అలాగే భారతంలో తాము చేస్తున్నది అధర్మమని భీష్మాది వీరులకి తెలుసు.అసలు అధర్మాచరణకు మూలకొమ్మయైన ధృతరాష్ట్రునికీ తెలుసు. కానీ ఎంత తెలిసున్ననూ వారు పుత్ర వ్యామోహంతోనో ప్రతిజ్ఞబంధంతోనో స్వధర్మాచరణ అనే ముడితో చాలామంది అధర్మపక్షంలోనే ఉండిపోయారు.కానీ ఎక్కడైనా సరే ఏ అవస్థ లోనైనా సరే ధర్మాన్ని విజయలక్ష్మి వరిస్తుందనేది

# ధారావాహిక

నిక్కం.ఎన్ని ప్రతికూల పరిస్థితులు చుట్టుముట్టినా ధర్మం తప్పకుండా పనులు చేస్తూ అసత్యాన్ని పలకకుండా ఉండడమే నేర్పరితనం. ఆ నేర్పరితనంలో దిట్ట సంజయుడు.

సంజయుడు కురు పాండవుల్లోని ఇరుపక్షాల బలాలు బలహీనతలు సమగ్రంగా తెలిసినవాడు. కనుకనే రాయబారానికి ధృతరాష్ట్రుడు పంపినపుడు పాండవుల దగ్గర సంజయుడు వారి బుద్ధి వైశిష్ట్యాన్ని పొగిడాడు. లోకంలో ఎవరైనా పొగడ్తల కు లోబడేవాళ్లే. అది ఎంతవరకు అన్నది వారి వ్యక్తిత్వాన్ని బట్టి ఉంటుంది.కానీ కాసేపైనా ఆ మత్తులో ఉంటారు. అందుకే సంజయుడు కౌరవులు చేసింది చేస్తున్నది ఇప్పుడు చేయబోయేది అధర్మమని తెలిసినప్పటికీ తాను చెప్పేది సరియైనది కాదు అని తెలిసినా కూడా ధర్మరాజుని నీవు పుణ్యశాలివీ నీవు రక్తపుటేరులతో పండిన అన్నాన్ని తినలేవు ఐనా నీకు పరమశివుని దగ్గర అస్త్రాలను గైకొన్న వీరాధివీరులైన తమ్ములున్నారు అనీ సామంతో లొంగదీసుకునే ప్రయత్నం చేసాడు.

అంటే మీరు ఉత్తములని చెప్తూనే మీ ఎదుటివారు సైతం సామాన్యులు కారు, వారిని జయించడానికి ఎవరైనా వెనుకంజ వేస్తారనే విషయాన్ని వెల్లడిస్తాడు.

ఇలా ఎన్నో సామదానదండోపాయాలను ఉపయోగించి వారిని యుద్ధ విముఖులను చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తాడు. అయితే చివరకు సంజయ రాయబారం శుష్కప్రియాలు శూన్యహస్తాలు మిగిల్చిందన్నది వాస్తవం.

ధర్మరాజాది వీరులకు ఎలా యుద్ధాన్ని విరమించుకోవాలో కౌరవుల వల్ల జరిగే కీడుని దూరం చేసుకోడానికి ఎంత నిశిత బుద్ధి కలిగి ఉండాలో విడమరిచి చెప్పాడు. అలానే తన పుత్రులు పాండవాగ్నిలో శలభాల్లా మాడి మసవుతారనే చింతలో ఉన్న ధృతరాష్టునికి మొక్కై వంగనిది మానై వంగుతుందా అంటూ చిన్ననాడే దుర్యోధనుని అదుపులో పెడితే ఈరోజు ఇలా చింతించాల్సిన అవసరం ఉండేది కాదు అని చెపుతాడు. పాండవులకు అన్యాయం చేసినపుడు చూస్తూ కూర్చున్నావు గనుకనే నేడు నీవారి వినాశనాన్ని కూడా మౌనంగా భరించవలసిందే అని అనగలిగిన వారిలో సంజయుడే ప్రథముడుగా కనిపిస్తాడు.



ధృతరాష్ట్రా! కృష్ణుడు కేవలం ధర్మ సంస్థాపనకై జన్మించినవాడు ధర్మనందనులైన పాండుపుత్రుల విజయానికి శ్రీ కృష్ణుడే మూలకారణం అవుతాడు. సత్య దర్మాల పక్షం వహించే శ్రీ కృష్ణుడు పాండవ పక్షపాతి అన్న ఖ్యాతి పొందినవాడన్న నిజాన్ని నీవు అందుడివైనా చూడాల్సిందేనని కష్టమైన మాటల్ని కూడా సూటిగా చెప్పగలిగిన దీముడు సంజయుడు.

ఇంతటి విచక్షణా జ్ఞాని గనుకే వేదవ్యాసుడు సంజయునికి కదన రంగంలో జరిగే పరిణామాలను చూడగలిగే నేర్పునే కాదు వీరుల మనస్సుల్లో రగిలే జ్వాలలను వారి మనసుల రీతిని కూడా చూడగల నైపుణ్య శక్తినిచ్చాడు. దానివల్లనే సంజయుడు ధృతరాష్ట్రునికి కురుక్షేత్ర మహా యుద్ధంలో జరిగే యుద్ధరీతిని అక్కడున్న వారి మనస్థితులని కూడా విపులంగా చెప్పాడు. అటువంటి సంజయుని హితోక్తులను మనము మననం చేసుకొని తీరాలి. సంజయుడు మాట్లాడిన వాటిల్లోంచి కొన్ని విషయాలు మనం తెలుసుకొని, నిత్య జీవితంలో ఆచరణలో పెడితే అన్నింటా విజయం వరిస్తుంది. అంతేకాదు నిజం మాట్లాడడమెలాగో, నిష్ఠూరమైననూ అధర్మం నుంచి ఎలా పక్కకు తప్పుకోవాలో, ఒకవేళ అక్కడే ఉన్నా అధర్మపు ఛాయ అంటకుండా ఎలా ఉండాలో తెల్సుకోవచ్చు.

★★★

సుమబాల
పిల్లల మాస పత్రిక



# తానాజీ మలుసరే (తన్హాజి)

తానాజీ మలుసరే (తన్హాజి) ఛత్రపతి శివాజీ మహారాజ్ సైన్యంలో వీరుడైన కమాండర్, నమ్మకస్థుడైన సైనికాధికారి. మరాఠా సామ్రాజ్య చరిత్రలో అత్యంత సాహసికుడిగా, దేశభక్తుడిగా గుర్తింపు పొందారు. మరాఠా సామ్రాజ్య చరిత్రలో తానాజీ మలుసారే పేరులా ప్రకాశించే పేర్లు చాలా తక్కువ. ఒక సమర్థుడైన సైనిక కమాండర్, నమ్మకమైన స్నేహితుడు మరియు నిజమైన దేశభక్తుడైన తానాజీ వారసత్వం కాలపరీక్షకు నిలబడి, తరతరాల మరాఠీ ప్రజలకు స్ఫూర్తినిచ్చింది..

తానాజీ మలుసారే 16వ శతాబ్దం చివరలో, పూణే నగరానికి సమీపంలో ఉన్న ఉమ్రానీ గ్రామంలో జన్మించారు. చిన్నతనం నుండే ఆయన యుద్ధ విద్యపై తీవ్రమైన ఆసక్తిని కనబరిచి, సహ్యాద్రి పర్వతాల కఠినమైన భూభాగంలో తన నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. ఆయన సహజ నాయకత్వ లక్షణాలు, అచంచలమైన ధైర్యం త్వరలోనే మరాఠా పాలకుడైన శివాజీ మహారాజ్ దృష్టిని ఆకర్షించాయి. శివాజీ మహారాజ్, తానాజీలోని సామర్థ్యాన్ని గుర్తించి, ఆయనను తన అంతరంగంలోకి సాదరంగా ఆహ్వానించారు.

శివాజీకి నమ్మకమైన సేనాపతిగా, మరాఠా సామ్రాజ్యం యొక్క విస్తరణ మరియు ఏకీకరణలో తానాజీ కీలక పాత్ర పోషించారు. మొఘల్ సామ్రాజ్యానికి అభేద్యమైన కోటగా పరిగణించబడిన దుర్భేద్యమైన కొండానా కోటతో సహా అనేక కోటలను స్వాధీనం చేసుకోవడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ దండయాత్రలో తానాజీ యొక్క సాహసం మరియు వ్యూహాత్మక ప్రజ్ఞ పూర్తిగా ప్రదర్శించబడ్డాయి; ఆయన ఒక చిన్నదైనప్పటికీ అత్యంత నైపుణ్యం కలిగిన సైన్యాన్ని నడిపించి, ప్రమాదకరమైన కొండలను అధిరోహించి, మొఘల్ సైనిక దళాన్ని ఆశ్చర్యపరిచారు.

అయితే, తానాజీ సైనిక జీవితంలో అత్యంత గొప్ప విజయం సింహగడ్ యుద్ధం. 1670లో, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మరాఠా ప్రాబల్యాన్ని కాపాడుతున్న కీలకమైన వ్యూహాత్మక సింహగడ్ కోటను స్వాధీనం చేసుకున్నాడు. ఈ కోటను తిరిగి స్వాధీనం చేసుకోవలసిన ప్రాముఖ్యతను గుర్తించిన శివాజీ, దాడికి నాయకత్వం వహించే బాధ్యతను తానాజీకి అప్పగించాడు.

# ధారావాహిక

తానాజీ ప్రణాళిక సాహసోపేతమైనది మరియు ధైర్యమైనది. అతను నైపుణ్యం గల పర్వతారోహకుల బృందాన్ని సమీకరించి, దాదాపు అసాధ్యమని భావించిన సింహగడ్ నిటారు కొండలను అధిరోహించడానికి బయలుదేరాడు. చీకటి మాటున, తానాజీ మరియు అతని అనుచరులు మార్గమధ్యంలో అనేక సవాళ్లు మరియు అడ్డంకులను ఎదుర్కొంటూ, ఆ ప్రమాదకరమైన వాలుల మీదుగా పైకి వెళ్లారు. చివరకు, వారు శిఖరాగ్రానికి చేరుకుని, మొఘల్ సైనిక స్థావరంపై ఆకస్మిక దాడి చేసి, భీకరమైన మరియు రక్తసిక్తమైన యుద్ధంలో తలపడ్డారు.

తానాజీ మరియు అతని సైనికులు అచంచలమైన సంకల్పంతో పోరాడటంతో, ఆ యుద్ధం గంటల తరబడి భీకరంగా సాగింది. భీకర పోరాటం జరుగుతున్న సమయంలో, తానాజీ మొఘల్ సేనాపతి ఉదయభాన్ రాథోడ్‌ను ఏకయుద్ధంలో ఎదుర్కొన్నాడు. ఆ ఇద్దరు యోధులు నైపుణ్యంతో, భీభత్సంగా తలపడ్డారు, చివరికి తానాజీ విజయం సాధించాడు. అయితే, ఆ విజయానికి భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది, ఎందుకంటే యుద్ధం జరిగిన కొద్దికాలానికే తానాజీ తన గాయాల కారణంగా మరణించాడు.

తానాజీ మరణవార్త శివాజీకి, మరాఠా సైన్యాలకు తీరని దెబ్బ. తన ప్రియమైన మిత్రుడిని, సహచర యోధుడిని కోల్పోయినందుకు శివాజీ విలపిస్తూ, ఇప్పుడు ప్రసిద్ధి చెందిన "గడ్ అలా, పాన్ సింహ్ గెలా" (కోటను స్వాధీనం చేసుకున్నారు, కానీ సింహాన్ని కోల్పోయారు) అనే మాటలను పలికారని చెబుతారు.

తానాజీ మలుసారే త్యాగం, వీరోచిత కార్యాలు మరాఠీ సంస్కృతిలో ఒక ఇతిహాసంగా నిలిచిపోయాయి. ఆయన ధైర్యానికి, విశ్వాసానికి, మరాఠా ఆశయ సాధన పట్ల అచంచలమైన అంకితభావానికి ప్రతీకగా పూజించబడతారు. ఆయన గౌరవార్థం ఎన్నో స్మారక చిహ్నాలు, విగ్రహాలు, చారిత్రక ప్రదేశాలు నిర్మించబడ్డాయి. ఇవి మరాఠీ ప్రజల హృదయాలలో, మనస్సులలో ఆయన జ్ఞాపకాలు చిరకాలం నిలిచి ఉండేలా చేస్తున్నాయి.

మరాఠీ చరిత్ర అనే మహత్తర గ్రంథంలో, తానాజీ మలుసారే ధైర్యం, విధేయత మరియు అచంచలమైన దేశభక్తికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా నిలుస్తారు. యుద్ధభూమిలో ఆయన వీరోచిత కార్యాలు,



మరాఠా ఆశయం పట్ల ఆయనకున్న అచంచలమైన అంకితభావం మరియు ఆయన చేసిన అంతిమ త్యాగం, మరాఠా సామ్రాజ్య చరిత్రలో అత్యంత గౌరవనీయమైన వ్యక్తులలో ఒకరిగా ఆయన స్థానాన్ని సుస్థిరం చేశాయి. మనం తానాజీ మలుసారే జీవితాన్ని, వారసత్వాన్ని స్మరించుకుంటూ, ఆయనను కీర్తిస్తున్నప్పుడు, మానవ స్ఫూర్తి యొక్క శాశ్వతమైన శక్తి మరియు చరిత్ర గమనంపై ఒక వ్యక్తి చూపగల ప్రగాఢమైన ప్రభావం మనకు గుర్తుకు వస్తాయి.

★★★★



# తరగతి గదే ఒక ప్రయోగశాల

మీలో చాల మంది చక్కగా ప్రయోగ శాలలో సైన్సు ప్రయోగాలను విద్యార్థులకు సులభంగా వివరిస్తూ ఉంటారు . వాటిని అక్షరబద్ధం చెయ్యండి . ఒకటి రెండు బొమ్మలు( ఫోటో తీసి ) కలిపి మాకు పమపండి .ఉత్తమమైన ప్రయోగాన్ని ప్రచురించటమే కాక బహుమతి కూడా గెలుచుకొండి .

మీ పేరు :

పాఠశాల చిరునామా :

ప్రయోగం పేరు :

ప్రయోగం వివరణ :

ప్రయోగం బొమ్మలు :



చివరగా ప్రయోగం మీ సొంతమని హామీ పత్రం తప్పనిసరి . ఎదో ఒక బొమ్మలో మీరు ఉండేటట్లు చుడండి .

మీలో చాల మంది చక్కగా ప్రయోగ శాలలో సైన్సు ప్రయోగాలను విద్యార్థులకు సులభంగా వివరిస్తూ ఉంటారు .మీరు కనుక మీ పాఠశాలలో సైన్సు ఎక్సిబిషన్ నిర్వహించే ఉద్దేశ్యం ఉంటె మాకు తెలియ చెయ్యండి . మీకు ప్రోత్సాహం ఇవ్వటమే కాకుండా , మీ ప్రదర్శనకు సంబంధించిన వార్తలను ఫోటోలతో ఉచితంగా పత్రికలో ప్రచురిస్తాము .

మీ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహనా లేదా ?అటువంటి కార్యక్రమం నిర్వహించాలని అనుకుంటున్నారా ? అయితే మాకు రాయండి , కృత్రిమ మేధ, రాకెట్ ప్రయోగాలు , బయోటెక్నాలజీ ..ఇలా వివధ రంగాలలో నిష్ణాతులైన వారిచే ఉచితంగా అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తాము .పూర్తిగా ఉచితం ..ఎటువంటి రుసుము అవసరం లేదు .

# ప్రయోగశాల



## కల్తీ గోధుమ పిండి.. ఇంట్లోనే సులభంగా కనిపెట్టండి.

కల్తీ రాయుళ్లు రెచ్చిపోతున్నారు. కల్తీకి ఏది కాదు అనర్హం అన్నట్టు.. మాయగాళ్లు ప్రతి దానిని కల్తీ చేస్తున్నారు. పాలు, నెయ్యి, బాదం, కారం ఇలా ప్రతి దానిని కల్తీ చేసి.. జనాల ఆరోగ్యాలతో ఆటలు ఆడుకుంటున్నారు. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో చపాతీలు చేసుకునే గోధుమ పిండి కూడా చేరిపోయింది.

చాలా మంది ఇళ్లల్లో మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్, నైట్ డిన్నర్‌లో చపాతీలను ఆహారంగా తీసుకుంటారు. కొందరు బరువు తగ్గాలనుకునేవారు రాత్రి సమయాల్లో చపాతీలు మాత్రమే తింటారు. చపాతీలు తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండటం వల్ల చపాతీలు తినడం వల్ల రోజుకు సరిపడా శక్తి లభిస్తుంది. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది.

పాత రోజుల్లో గోధుమల్ని శుభ్రం చేసి.. ఎండ బెట్టి పిండిని ఇంట్లోనే తయారు చేసుకునేవారు. ఇప్పుడు రోజులు మారిపోయాయి. మార్కెట్లో దొరికే పిండితో చపాతీలు చేసుకుంటున్నారు. అయితే, ఆ పిండి కూడా కల్తీ అవుతుందని మీకు తెలుసా..? ఇలాంటి పిండి వల్ల ఆరోగ్యానికి హానికరం. శ్వాసకోస, జీర్ణ సమస్యలు, క్యాన్సర్ వంటి రోగాలు వచ్చే ప్రమాదముంది. దీంతో.. ఇంట్లో వాడే పిండి స్వచ్ఛమైనది లేదా కల్తీదా అని గుర్తించాల్సి ఉంటుంది. ఇందుకోసం మీకు కొన్ని అదిరిపోయే చిట్కాలు చెబుతున్నాం. వాటిని ఫాలో అయితే.. పిండిలో కల్తీ జరిగిందా లేదా అని ఈజీగా తెలిసిపోతుంది.

చపాతీ పిండి స్వచ్ఛమైనదా లేదా నకిలీదో గుర్తించడానికి చేతి పరీక్ష ఉపయోగించవచ్చు. ఇందుకోసం మీరు చేతితో కొంచెం పిండిని తీసుకోండి. ఆ తర్వాత పిండి వేళ్లతో కొంచెం నలపండి. చేతికి ముతక కణాలు ఏమైనా తగిలితే.. ఆ పిండి నకిలీది అని గుర్తించవచ్చు. ఇలాంటి పిండిలో చాక్ పౌడర్ కలుపుతారని గుర్తించాలి.

నీటి పరీక్ష ద్వారా కూడా పిండి కల్తీ జరిగిందో లేదో టెస్ట్ చేయవచ్చు. ఇందుకోసం ముందుగా ఒక గ్లాస్ నీరు తీసుకోండి. గ్లాస్ నీటిలో ఓ రెండు చెంచాల గోధుమ పిండిని వేయండి. ఓ నిమిషం పాటు ఆగండి. ఆ తర్వాత గోధుమ పిండి పైకి తేలినట్టు కనిపిస్తే అది నకిలీది అని అర్థం. స్వచ్ఛమైన పిండి అయితే.. నీటి అడుగుకి చేరుతుంది.

# ప్రయోగశాల



పిండి నాణ్యత చెక్ చేయానికి మీరు నిమ్మకాయను కూడా ఉపయోగించవచ్చు. ఒక గిన్నెలో పిండి తీసుకుని అందులో కొన్ని చుక్కల నిమ్మరసం వేయాలి. పిండిలో బుర బుర బుడగలు వస్తే అది కల్తీ అయిందని అర్థం. అందులో చాక్ పౌడర్ కలిపితేనే అలా బుడగలు వస్తాయి. స్వచ్ఛమైన పిండి అయితే.. ఇలాంటి లక్షణాలు కనిపించవు.

పిండి కలిపేటప్పుడు దాని నాణ్యతను కనిపెట్టవచ్చు. గోధుమ పిండిని కలపడానికి మనం చాలా తక్కువ నీరు వాడతాం. ఇలా కలిపేటప్పుడు పిండి మెత్తగా.. మృదువుగా ఉంటే అది స్వచ్ఛమైనది. పిండి కలపడానికి ఎక్కువ నీరు అవసరమైతే.. అది కల్తీది అని గుర్తించాలి. కల్తీ పిండి కలిపినప్పుడు అది గట్టిగా ఉంటుంది. దీంతో.. చేసిన రొట్టెలు కూడా చాలా చిన్నవిగా.. గట్టిగా ఉంటాయి.

ఇందుకోసం ముందుగా పిండిని, నీటితో బాగా కలపండి. ఆ తర్వాత ఈ పిండిలో హైడ్రోక్లోరిక్ యాసిడ్ కొన్ని చుక్కల్ని కలపాలి. ఆ తర్వాత పసుపు కాగితంపై పిండి ఉంచండి. కాగితం ఎరుపు రంగులోకి మారితే.. ఆ పిండి కల్తీ అయిందని గుర్తించాలి. అయితే, స్వచ్ఛమైన పిండి కాగితం రంగును మార్చదు.



# బొమ్మకు కథ

ఈ క్రింది బొమ్మకు కథ రాసి పంపండి ఉత్తమమైన కథకు రూ 116 /-బహుమతి పొందండి నిబంధనలు :పది సంవత్సరాల పిల్లలకు మాత్రమే ,కథ కనీసం ప్రింటులో ఒక పేజి రావాలి కథ యుని కోడ్ లో టైపు చేసి పంపాలి ,చేతి రాత కథలు స్వీకరించబడవు పంపవలసిన చిరునామా sumathibalapatrika@gmail.com ఆఖరు తేది :15-02-2026



# బొమ్మలు వేసి పంపండి

## అంశం : సముద్ర తీరం

నిబంధనలు :పది సంవత్సరాల పిల్లలకు మాత్రమే ,A4 సైజు పపెర్ మీద గీసి ఫోటో తీసి పంపండి

తల్లి తండ్రులు , ఉపాధ్యాయులు పిల్లలను పోటిలకు ప్రోత్సహించండి .పోటిలో గెలిచిన వారి ఫోటతో పాటు వారి తల్లి తండ్రుల , ఉపాద్యాయుల వివరాలు కుడా ప్రచురిస్తాము

పంపవలసిన చిరునామా

sumathibalapatrika@gmail.com

ఆఖరు తేది :15-06-2026

# పజిల్:

మూడు సింహాలు , మూడు మేకలు ఒక నది ఒడ్డున ఉన్నాయి .వాటిని పడవ ద్వారా నది అవతలి ఒడ్డుకు చేర్చాలి .

నియమాలు :1. మేకలకంటే సింహాలు ఎక్కువ ఉంటె సింహాలు మేకల్ని తింటాయి

2. పడవలో ముగ్గురు మాత్రమే ప్రయాణించవచ్చు

వివరంగా మీ సమాధానం రాయండి .ఉత్తమ సమాధానానికి 116/- బహుమతి పొందండి .

ఆఖరు తేది :15-06-2026

# బొమ్మల కథ








దొంగలు వెళ్లి పోయారని నిర్ధారించుకుని మెల్లిగా చెట్టు దిగి గుహను సమీపించాడు

# బొమ్మల కథ





గుహ ఎదురుగా నిలబడి దొంగలు చెప్పినట్టు " తెరుచుకో ససేం " అని పెద్దగ అరిచాడు . ఆ అరుపుకు గుహకు అడ్డుగా ఉన్న బండరాయి తొలిగి పోయి లోపలి మార్గం ఏర్పడింది



# బొమ్మల కథ




గుహ లోపల దొంగలు దాచిన బంగారం , డబ్బు , ధన రాసులు అన్ని ఆలీబాబా కళ్ళ బడ్డాయి

(ఇంకా ఉంది )

# తప్పులు కనిపెట్టండి ..



# కనుక్కోండిచూద్దాం

మొసలి తన పిల్లలను చేరే మార్గం చూపండి ....



# రంగులు వేయండి



